# 6

# శ్రమనొందుచున్న దేవుని ప్రజల వలె ప్రవర్తించుట (మూడవ భాగము)

## (4:1-11)

**శరీరమునకు వ్యతిరేకముగా మిమ్మును మీరు యుద్ధసన్నద్ధులను గావించుకొనుడి (4:1–3)**

**[1]క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. [2]శరీర విషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలినకాలము ఇకమీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక, దేవుని ఇష్టానుసారముగానే నడుచుకొనునట్లు పాపముతో జోలి యిక నేమియులేకయుండును. [3]మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చు చుండుటకు గతించినకాలమేచాలును.**

3:13–18లో, అపొస్తలుడు తన పాఠకుల శ్రమల గూర్చి సంబోధించాడు. వారు తమ కష్టాలను క్రీస్తు అనుభవించిన శ్రమల నేపథ్యంలో పరిగణించాలని అతడు వారిని విన్నవించుకున్నాడు. క్రీస్తు అనుభవించిన శ్రమలు నోవాహు దినముల నాటి ప్రజలకు యేసు ప్రకటించిన విషయాలను అతని మనస్సుకు గుర్తుచేసాయి, పేతురు సమకాలీనులు తీర్పును ఎదుర్కొనుచుండినట్లే, ఆ నాటి ప్రజలు దేవుని తీర్పుకు గురయ్యారు. మధ్యలో చేర్చబడిన 3:19–22లోని వ్యాఖ్యానము తరువాత, అపొస్తలుడు క్రీస్తు శ్రమలకు మళ్లుచున్నాడు. ప్రభువైన యేసు క్రీస్తు అనుభవించిన శ్రమలు, వారు తమ జీవితాల్లో ఎదుర్కొనుచుండిన సంక్షోభము గూర్చి వారికి ఎంతో కొంత బోధించుచుండినవని తన పాఠకులు తెలిసికొనవలెనని పేతురు ఆశించాడు.

**వచనము 1.** 3:18లో, యేసు "పాపముల విషయములో మరణించాడని" పేతురు చెప్పాడు. ఇప్పుడు, **క్రీస్తు శరీరమందు శ్రమపడెనని** చెప్పుతున్నాడు. "శ్రమపడెను" అనే పదం ద్వారా పేతురు బహుశా కత్తిమీది సాము వంటి కఠిన పరీక్షయై యుండిన క్రీస్తు యొక్క నరావతారమంతటిని సూచించుచుండవచ్చు. ఆయన అనభవించిన శ్రమల్లో, ఆయన పరిపక్వత దశకు పెరిగి పెద్దవాడగుట, తన సొంత ప్రజలే ఆయనను తృణీకరించుట, జనసమూహములతో కూడ గడిపిన సుదీర్ఘ సమయం, జనసమూహములకు బోధిస్తూ వారిని స్వస్థపరచుచుండుట మొదలగునవి ఉండవచ్చు. క్రైస్తవ శ్రమల దృష్ట్యా, తన పాఠకుల ముందర యేసు యొక్క జననము నుంచి మరణము వరకు ఉంచిన ఉదాహరణము

విషయంలో పేతురు, క్రీస్తు శ్రమల గూర్చి పేర్కొనుచుండవచ్చు. అన్ని విషయాల్లోను వారు “ఆయన అడుగుజాడలయందు నడుచుకొనవలసినవారై” యుండిరి (2:21). వారికి శ్రమలు ఎదురైనప్పుడు వారు ప్రభువును గుర్తుచేసికుంటూ ఆయన ప్రదర్శించిన మాదిరి చేత ధైర్యం తెచ్చుకొనవలసినవారై యుండిరి. పేతురు చెప్పుచున్న మాటలను ఈ విధంగా అర్థం చేసికొనుట సాధ్యమే. ఇవే మాటలను మరొక విధంగా కూడ అర్థంచేసికొనవచ్చు.

మరొక సాధ్యత ఏమనగా, పేతురు తన పాఠకుల సావధానమును మానవాళి విమోచనార్థమై క్రీస్తు సిలువ మీద మరణించిన విషయం వైపు మళ్లించుట. అలాగైతే, క్రీస్తు “శరీరమందు” శ్రమపడెను అని చెప్పడంలో ఆయన “పాపముల విషయంలో మరణించాడని” (3:18) మరొక విధంగా చెప్పుచున్నట్లు అగుపిస్తుంది. పేతురు పేర్కొంటున్న సంగతి ఇదే అయినట్లయితే, చర్చింపబడుతున్న విషయం క్రీస్తు తన పరిచర్య కాలములో వారి యెదుట ప్రదర్శించిన మాదిరి గూర్చినది కాదు. అది విశేషంగా, తన పాఠకులు తమ పూర్వపు పాప జీవితములను పూర్తిగా విడిచిపెట్టి యేసునే హత్తుకొని యుండుటకు వారికి అవసరమై యుండిన ప్రేరేపణ కొరకు వారు క్రీస్తు యొక్క విమోచనార్థమైన కార్యమును గమనించాలని అపొస్తలుడు ఆశించిన విషయమై యున్నది. యేసు మానవుడుగా ఇహ లోకంలో జీవించియుండినప్పుడు సహించిన శ్రమలకును ఆయన సిలువ మీద అనభవించిన అగ్నిపరీక్షను మధ్యగల తేడాను సూక్ష్మంగా చూపించాల్సిన అవసరం లేకపోయి యుండవచ్చు. ఈ రెండింటిలో నుంచి మనము ఎంపిక చేసికొనవలసి వచ్చినట్లయితే, పేతురు మనస్సులో క్రీస్తు యొక్క విమోచనార్థమైన శ్రమయే ఉండిందని గ్రహించనగును. సిలువలో క్రీస్తు శ్రమ పరమోచ్ఛస్థితికి చేరుకున్నది, సంగ్రహించి వ్రాయబడింది, మరియు ఫలప్రదం గావింపబడింది. క్రీస్తు చెల్లించిన ప్రత్యామ్నాయ పాపపరిహారము అపొస్తలుని ఆలోచనల్లో ప్రధానాంశమై యుండింది (2:24; 3:18).

**ఆయుధముగా ధరించుకొనుడి** అని అనువదింపబడిన మాట, *hoplizō* అనే క్రియాపదము యొక్క గ్రీకు ఉపకృతి ప్రయోగమై (మిడిల్ వాయిస్) యున్నది. “మిమ్మును మీరు సిద్ధం చేసికొనండి” లేదా “సిద్ధంకండి” అనేది ఈ పదము యొక్క అక్షరార్థమైయున్నది, కాని దీనిలో సైనిక సంకేతాలున్నాయి. సైనిక సందర్భం ప్రకారం ఈ పదము, “మిమ్మును మీరు యుద్ధమునకు సిద్ధంగావించుకొనండి” అని అర్థమిస్తుంది. ఈ పదము యొక్క క్రియా రూపము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే అగుపిస్తుండగా, దీని నామవాచక రూపం *hoplon*, ఆత్మ సంబంధమైన యుద్ధోపకరణములను సూచించడానికి పౌలు చేత ప్రయోగింపబడింది (రోమీయులకు 13:12; 2 కొరింథీయులకు 6:7; 10:4).

పేతురునకైతే, క్రైస్తవ జీవితం చెడుతో కూడిన సభ్యత గల వాదులాటను మించినదై యుండింది. అది సమస్త శక్తితో పోరాడాల్సిన పోరాటమై యుండింది. ఈ సందర్భంలో, పౌలు ఎఫెసీయులకు 6:11లో భిన్నమైన పదాన్ని ప్రయోగించాడు, అయినను భావము అదే: “మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి” (1 థెస్సలొనీకయులకు 5:8 చూడుము). క్రైస్తవుడు తన మనస్సును (*ennoia*), తన గ్రహింపును, క్రీస్తు సమకూర్చిన ఆత్మసంబంధమైన వనరులతో యుద్ధసన్నద్ధం చేసికొనవలెనని పేతురు సెలవిచ్చుచుండెను. **అదే ఉద్దేశము** అని అర్థమిచ్చునట్లు NASBలో అనువదింపబడిన మాటలు, NIVలో “అదే వైఖరి” అనియు,

NRSVలో “అదే తాత్పర్యము” అని అనువదింపబడినవి. విశ్వాసులు వారి శ్రమల యెడల వారి ముందుంచబడిన క్రీస్తు మాదిరిలోని అదే మనస్సుతో తమ్మును తాము యుద్ధసన్నద్ధం గావించుకొనవలసినవారై యున్నారు. యేసు అనుగ్రహించిన యుద్ధోపకరణములు వారు ఎదుర్కొనుచుండిన శ్రమలన్నిటి గుండా వారిని జయోత్సవముతో తీసికొని వెళ్లుటకు సమర్థవంతమైనవై ఉన్నాయి.

క్రీస్తు ఉదాహరణగా ప్రదర్శించిన అట్టి ఆలోచనా ధోరణితోనే క్రైస్తవుడు ఎందుకు యుద్ధసన్నద్ధుడై యుండవలెనో యని వివరించడానికి, అనంతమైన చర్చోపచర్చలకు తావిచ్చిన ఒక పదజాలమును పేతురు ప్రవేశపెట్టుచున్నాడు: **శరీరమందు శ్రమపడినవాడు పాపముతో జోలి యిక నేమియు లేకుండా ఉండెను.** NASB చేస్తున్న అనువాదం అక్షరార్థమైనదై యున్నది, కాని అది కష్టతరమైన ప్రశ్నలను లేవదీస్తుంది. ఒకడు క్రైస్తవుడై యుండుట అనగా, అవసరమునుబట్టి శ్రమనొందునని పేతురు ధ్వనించుచుండెనా? క్రైస్తవులు, సందర్భము యొక్క స్వభావం ప్రకారం, యిక మీదట పాపము చేయరని అతడు సూచించుచుండెనా? “శరీరమందు” శ్రమపడుట పాపమును నిరోధించునదై యుండెనని అపొస్తలుడు చెప్పుచుండెనా? వారు “పాపము జోలికి వెళ్లుట మానివేసారని” ధైర్యంతో సాధికారపూర్వకంగా చెప్పడానికి క్రైస్తవులలో అధిక సంఖ్యాకులు సాహసించరు. పరిపూర్ణత అనేది రానైయున్న జీవితానికి సంబంధించిన విషయమై యున్నది, ఈ జీవితానికి సంబంధించినది కాదు. “మనము పాపములేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదని” యోహాను రచించాడు (1 యోహాను 1:8). క్రైస్తవులందరు, లేదా “శరీరమందు శ్రమపడినవారు” సహితం, ఒకసారి క్రీస్తునంగీకరించిన తరువాత, యిక ఎన్నడును మరలా పాపము చేయరని అపొస్తలుడు భావించియుండునను విషయాన్ని ఈ ఆలోచనలు అసంభావ్యము గావిస్తున్నాయి. స్పష్టత కోసం NIV అనువాదం అక్షరార్థమైన అనువాదాన్ని బలిచేయుట కైనా సిద్ధంగా ఉన్నది. “శరీరమందు శ్రమపడినవాడు యిక పాపము జోలికి వెళ్లడమే లేదు గనుక” అని అనువదించడం ద్వారా NIV అనువాదం వాక్యభాగములోని అవగాహనను ఆకళింపు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నది. “ఏలయనగా శరీరమందు శ్రమపడినవారందరు పాపము జోలికి వెళ్లడమే లేదని” NRSVలో అనువదింపబడి యున్నది.

వెయిన్ ఏ. గ్రూడెమ్ “పాపము జోలికిపోక” అనే పదజాలమును ఈ క్రింది భావార్థానువాదంతో తొలిచేసాడు: “సరైనది చేసినందునుబట్టి శ్రమనొందినవారందరు, శ్రమల నెదుర్కొనుచున్నప్పటికిని యింకను దేవునికి విధేయతతో లోబడుచున్నవారు. పాపముతో స్పష్టముగా తెగదెంపులు చేసికున్నారు.”[1] మారుమనస్సు నొందుట ఒకే ఒక్క పర్యాయము సాహసించి చేపట్టిన సాహసకృత్యమును మించినదై యున్నది. అనగా, పాపముతో సంపూర్ణంగా తెగదెంపులు చేసికొనబడిందని అర్థం. సంబంధిత ఆలోచన రోమీయులకు 6:3–7లోని వంటిదే అయియున్నది. ఒకడు క్రైస్తవుడుగా శ్రమనొందినప్పుడు, వానికి పాపము యిక మీదట మునుపటి వలెనే ఆకర్షణీయమైనదై యుండదు. శ్రమకు కడిగివేయు ప్రభావమున్నది (1:7) గనుక అది క్రమరహితమైన విశ్వాసంతో పొంతన లేనిదై యున్నది. క్రైస్తవులు పాపము చేయరనేది నిరపేక్షమైన భావంతో కూడినది కాకపోగా, వారు తమ విశ్వాసమునకు మూల్యము చెల్లించినప్పుడు, పాపము చేయుటకు గల పట్టు

సడలింపబడుతుంది. క్రీస్తు నామము నిమిత్తము శ్రమనొందువారు యిక ఎన్నడైనను మరొక పర్యాయం దేవుని చిత్తమును చులకనగా ఉల్లంఘించజాలరు. పేతురు ఆలోచనల్లో ఉండినదంతా క్రీస్తు శ్రమ, క్రీస్తు బాప్తిస్మము, మరియు పరిశుద్ధమైన ఆయన జీవితమే.

**వచనము 2.** క్రీస్తు కొరకు బ్రతుకడమనేది జీవితకాల నిబద్ధతయై యున్నది. దేవుని గూర్చి ఆత్మకు ఏమియు తెలియనప్పుడు, వాని జీవితం అలవోకగా శరీరాశలను అనుసరించుచుండిన వానికి, సువార్తను వినిన తరువాత దానికి విధేయత చూపినప్పుడు, వాడు ఒక నూతన జీవిత విధానమును ఆలింగనము చేసుకొనుచున్నవాడనగును. క్రైస్తవుని జీవితం రెండు ప్రత్యేకమైన కాలములకు సంబంధించినదై యుంటుంది: (1) బాప్తిస్మ సంబంధంగా తిరిగి జన్మించక మునుపటి జీవితం మరియు (2) తిరిగి జన్మించిన తరువాతి జీవితం (ఎఫెసీయులకు 4:22–24; తీతు 3:3–5 చూడుము). క్రీస్తుకు తన జీవితమును సమర్పించుకొనిన తదుపరి, విశ్వాసి "పాపము జోలికి వెళ్లుట మానివేస్తాడు." వాడు **తన శేషజీవితమంతా దేవుని ఇష్టానుసారముగానే నడుచుకొనుటకు** నిశ్చయించుకుంటాడు. గతం మార్చబడజాలదు. అందువలన గతం గూర్చియే అపరిమితంగా బాధపడటం అనవసరం, దానిలో అర్థం లేదు. ఇంకా, వాని పాత జీవిత విధానం గతించి వెనుకకు వెళ్లిపోయినప్పటికిని, క్రైస్తవుడు దానిని గుర్తుకు తెచ్చుకొనునప్పుడు సిగ్గుతో తలవంచుకుంటాడు. ఇహమందలి వాని శేషజీవితాన్ని నిమిషాల్లో కొలువవలసినదైనా లేదా దశాబ్దాల్లో లెక్కించవలసినదైనా, రెండు సందర్భాల్లోను, వాడు **శరీరమందు** చాలినంతగా జీవించాడు. పాపము, జీవితాన్ని నిందాజనకం చేస్తుంది, అది మానవత్వ లక్షణాన్ని నశింపజేస్తుంది.

తన తోటి విశ్వాసులు వారి విశ్వాసమునుబట్టి శ్రమ నొందుట గూర్చి పేతురు ఆందోళన చెందుచున్నవాడై యుండెను, కాని వారు **ఇక మీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక యుండుట** గూర్చి కూడ ఆయన కనీసం అంతే ఆందోళన చెందాడు. శ్రమలు కలుగవచ్చు ఎందుకనగా అది ఒకని నడత యొక్క పర్యవసానమై యున్నది. నజరేతువాడైన యేసును ఎరిగినవారి పరిస్థితి ఎన్నడును ఇలా ఉండకూడదు. క్రైస్తవులు అన్యమతారాధికులైన పొరుగువారి యెదుట మాదిరికరమైన జీవితములు జీవించవలెనని అపొస్తలుడు వారిని విన్నవించుకుంటున్నాడు. శ్రమలు కలుగవలసియున్నట్లయితే, క్రైస్తవులు తమ్మునుతాము మృదుత్వము మరియు మంచితనమునకు అంకితము చేసుకున్నప్పుడు కలుగును గాక. ఈ విషయం ఇదే పత్రికలో ఇంతకు మునుపు చర్చింపబడింది. ప్రభుత్వాలు మరియు న్యాయస్థానములు అన్యాయమైనవై యుండవచ్చు. కాని "అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి" అంటూ పేతురు విశ్వాసులకు తన ఆదేశములను జారీ చేసాడు (2:17). దాసుల యెడల అన్యాయము జరుగుచుండినది, కాని "తప్పిదమునకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించిన యెడల మీకేమి ఘనము?" అని పేతురు రాస్తున్నాడు (2:20). అవిశ్వాసులైనవారు తాము ఊహించుకొనగలిగిన ప్రతి నేరం విషయంలో క్రైస్తవులను అన్యాయంగా నిందించారు, అయినప్పటికిని అపొస్తలుడు, "మేలు చేసి బాధపడునప్పుడు మీరు సహించిన యెడల, అది దేవునికి హితమగును; ఇందుకు మీరు పిలువబడితిరని" రచిస్తున్నాడు (3:17). "మీలో ఎవడును నరహంతకుడుగా గాని, దొంగగా గాని, దుర్మార్గుడుగా గాని, పరుల జోలికిపోవువాడుగా గాని బాధ అనుభవింప తగదని" పేతురు అటుతరువాత చెప్పుచున్నాడు

(4:15).

*Sarx* అనే గ్రీకు పదమును NIV "మనుష్యుల చెడు ఆశలు" అని అనువదిస్తుంది. మరొక చోట ఇదే పదము "పాపిష్ఠి స్వభావం" అని అనువదింపబడింది. ఏదైన ఒక రూపకాలంకారమును అర్థం చేసుకోడానికి ఆంగ్ల పాఠకునికి గల అవగాహనకు అనువాదకులు ఇచ్చే పరపతి అంతంతమాత్రమే అయియుండుట దురదృష్టకరమై యున్నది. స్పష్టంగా పౌలు మరియు పేతురు *sarx* అనే పదాన్ని శరీర సంబంధమైన, పాపిష్ఠి ధోరణిగల కోరికలు అనే అర్థమిచ్చు విధంగా ప్రయోగించారు. రూపకాలంకారాన్ని ఉన్నది ఉన్నట్టుగానే ఉండనిచ్చినట్లయితే, "శరీరమందు" అనే పదాన్ని ఆంగ్ల పాఠకుడు సహితం, గ్రీకు పాఠకుడు అర్థంచేసుకున్న అదే రీతిలో అర్థం చేసుకోడానికి సమర్థవంతమైనవాడై యుంటాడని ఒకడు ఆశిస్తాడు. "శరీరమందు"అనే పదము ఇంద్రియలోలతా ధోరణితో కూడిన కోరికయై యున్నదని అర్థంచేసుకోడానికి లోతైన వేదాంత విద్య అరుదుగా అవసరమౌతుంది. కాబట్టి తన పాఠకులు వారి పూర్వ జీవితములకు, శరీరమందలి కోరికల పట్ల ఉన్ముఖమై యుండిన జీవితాలకు స్వస్తి పలికి, వారి శేష జీవితమును దేవుని చిత్తమును నెరవేర్చుటపై కేంద్రీకరించాలని పేతురు ఆశించుచుండెను.

**వచనము 3.** ఇశ్రాయేలు దేవుణ్ణి ఆరాధించినవారు, వారు యూదులైనా లేదా క్రైస్తవులైనా, గ్రీకులు మరియు రోమనులు మిళితమై యుండిన జాతి ప్రజల నైతికతను గొప్పగా మర్యాద చేయలేదు. అందుకు వారి యొద్ద సరైన కారణముండింది. క్రీస్తునంగీకరించిన పేతురు పాఠకులలో అధిక సంఖ్యాకులు యూదేతర నేపథ్యం నుంచి వచ్చినవారై యున్నారని స్పష్టమౌతుంది. వారు క్రీస్తునగీకరింపక మునుపు, వారి జీవిత విధానం సంపూర్తిగా గ్రీకులు రోమనులు మిళితమైన జాతి ప్రజలకు సంబంధించినవాదై యుండింది. వారు ఆ జాతి ప్రజల ఉనికికి అత్యావశ్యకాలని భావింపబడిన లైంగిక ఆచారాలూ, సాంప్రదాయాలూ మరియు ప్రజా పండుగలను ఆలింగనము చేసుకున్నారు. వారు క్రీస్తునంగీకరించినప్పుడు, వారి పాత జీవితం వారిని ఒక సమస్యగా ఎదుర్కొనుచుండుట కొనసాగింది. వారి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులేమో వారు ఇదివరకు జీవించినట్లే జీవించాలని కోరుచుండిరి. పాత విధానాలను పూర్తిగా పరిత్యజించుటకు వారిలో కొందరు ఆలస్యం చేసియుందురు. **అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించినకాలమే చాలును** అని తెలియజెప్పుచున్న పేతురు మాటలు కొంచెం వ్యంగ్యంగా ఉంటున్నాయి. నిజముగా చాలినదై యుండిందా! ఒక తల్లి లేదా తండ్రి, "నీవు చాలా రోజుల నుంచి ఇలాగే ప్రవర్తిస్తున్నావు, ఇక చాలించు" అంటూ, ఇంతవరకు అలా చేయడంలో గడిపిన కాలం ఎక్కువైపోయిందనే భావంతో, వ్యంగ్యంగా తమ బిడ్డ యెడల మాటలాడవచ్చు. పేతురు మాటలను మనము ఈ దృక్పథంతో అర్థం చేసుకొనవలెను. "గతించిన కాలమే చాలును" అని అతడు చెప్పనప్పుడు, వారు ఆ విధంగా గడిపిన కాలం చాలిన దాని కంటే ఎక్కువే అయ్యిందని భావించాడు. కాబట్టి "అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు" ఏ క్రైస్తవునికైనను ఏ విధమైన హేతువు లేకుండింది.

యూదుల దృష్టిలో, యూదుడుకాని ప్రతి ఒక్కడు "అన్యజనుడు" అయియుండెను. యేసు తన శిష్యులను "పరిమితమైన కార్యభారము" మీద పంపినప్పుడు, "మీరు అన్యజనుల దారిలోనికి వెళ్లకుడి" అని సెలవిచ్చాడు (మత్తయి 10:5). అనగా, వారు

యూదేతరులకు బోధించకూడదని వారికి చెప్పుచుండెనని స్పష్టమౌతుంది. ఏది ఏమైనా, తానే నిజమైన ఇశ్రాయేలు అయియున్నదని సంఘం అర్థంచేసుకున్నది. ఇశ్రాయేలు ఇప్పుడు సంఘమై యున్నందువలన, క్రైస్తవ ప్రపంచంలో "అన్యజనులు" అనగా క్రైస్తవేతరులని అర్థంచేసుకొనబడుతుంది. ఈ విధంగా, వారు "అన్యజనుల వలె కామాభిలాషను" అనుసరించకూడదని పౌలు థెస్సలొనీకయులకు చెప్పినప్పుడు (1 థెస్సలొనీకయులకు 4:4, 5), పౌలు ప్రస్తావించినవారు, అనగా క్రీస్తును ధరించని తోటి గ్రీకులు అన్యజనులై యుండిరని తన గ్రీకు పాఠకులు అర్థంచేసికొనియుందురనేది సంభావ్యమై యున్నది. బాప్తిస్మమందు క్రీస్తును ధరించిన మీదట వారు యింకను నిర్దిష్ట భాష మరియు జాతికి చెందిన గ్రీకులై యుండిరి, కాని వారు అన్యజనలై యుండలేదు. అన్యజనులు, క్రైస్తవేతరులై యుండిరి. పౌలు 1 థెస్సలొనీకయులకు 4:4, 5లో ప్రయోగించినట్లే పేతురు "అన్యజనులు" అనే పదాన్ని ఇచ్చట ప్రయోగిస్తున్నాడు. ఇదంతా కూడ మనము ఒక పదాన్ని అనువదించు తీరుపై ప్రభావం చూపుతుంది. క్రైస్తవేతరుని సూచించడానికి ఆంగ్లములో "అన్యమతారాధికుడు" అని అర్థమిచ్చు పదము – "pagan" – ప్రయోగింపబడుతుంది, "అన్యజనుడు" – "Gentile" – కాదు. అలాగైతే, 1 పేతురు 4:3లోని పదాన్ని "అన్యమతారాధికులు" అని NIV అనువదించడం సహేతుకమే ఔతుంది.

విశ్వాసులు పూర్తిగా విడిచిపెట్టవలసియున్న లక్షణాల జాబితాను అపొస్తలుడు 1 పేతురు 2:1లో తెలియజెప్పాడు. 4:3లో, అతడు చెప్పుకోదగినంతగా భిన్నమైనదై యున్న జాబితాను ఇస్తున్నాడు. అంతకు ముందటి వాక్యభాగములోని పాపముల జాబితా క్రైస్తవ సమాజము లోలోపల జరుగుచుండిన విషయాలకు సంబంధించినదై యుండినది. 4:3లో, అన్యమతారాధికుల జీవిత విధానం చర్చింపబడుతుంది. అన్యమతారాధికుల జీవితమును గుర్తించునదిగా పేతురు మనముందుంచుచున్న పాపముల జాబితా, సలక్షణంగా ఇతర పత్రికలలో గల ఇటువంటి ఇతర జాబితాల వంటిదే అయియున్నది. 4:3, రోమీయులకు 13:13, మరియు గలతీయులకు 5:19–21లో, అశ్లీల పూజా సంబంధమైన మరియు కామోత్సవ సంబంధమైన అభ్యాసములు (త్రాగుబోతుతనము మరియు వేశ్యాలోలత్వము) ఎక్కువగా ఆధిపత్యము వహించుచుండినవి. ఒక్కొక్క పదమును క్లుప్తంగా పరీక్షించుట సహాయకరంగా ఉంటుంది.

**ఇంద్రియలోలత్వము** (*aselgeia*) అనగా, స్వయం నిగ్రహాన్ని బొత్తిగా విడిచిపెట్టుట. సరైన లేదా ఆమోదయోగ్యమైన ప్రవర్తన అనగా నేమిటో దేవుడు లేదా మానవుడు నిర్వచించుచున్న దాని గూర్చి ఎటువంటి ఆందోళనయైననులేని ప్రవర్తనను ఇది చూపిస్తుంది. దాని పర్యవసానములను ఎంతమాత్రమైనను పట్టించుకొనక వానిలోని మృగసంబంధమైన ఇంద్రియలోలత్వ కోరికలను ఒకడు తననుతాను అప్పగించుకున్నప్పుడు, వాడు ఈ పాపము విషయంలో దోషియగును. **విషయేచ్ఛలు** (*epithumia*) తటస్థ పదమై యున్నది. ఇది మంచి లేదా చెడు కోరికలను సూచింపవచ్చు. 1 పేతురు 4:3లోని "దురాశలు" అను పదము యొక్క అనువాదాన్ని సంబంధిత సందర్భమే సమర్థిస్తుంది. కొన్ని కోరికలు మంచివి. ఇదే పదాన్ని NASB ఫిలిప్పీయులకు 1:23లో "ఆశ" అని అనువదిస్తుంది: "నేను వెడలిపోయి క్రీస్తుతోకూడ నుండవలెనని నాకు ఆశ యున్నది." పేతురు ప్రయోగిస్తున్న విధానాన్నిబట్టి ఇది అక్రమ ఆశలు, ముఖ్యంగా లైంగిక సంబంధమైన ఆశలు అని అర్థమిస్తుంది. **మద్యపానము**

(*oinophlugia*) గూర్చి కొంచెం వ్యాఖ్యానించడం మంచిది. మద్యపానమును మితిమీరి సేవించుట గూర్చి క్రొత్త నిబంధనలో ప్రత్యేకమైన ఈ గ్రీకు పదం ప్రయోగింపబడిన సందర్భం ఇదొక్కటే. ప్రాచీన మరియు ఆధునిక ప్రపంచంలో, అక్రమ లైంగిక సంబంధాలు, నీతి భ్రష్టమగు జీవితం, మరియు మద్యపానము సేవించుట అన్నీ ఒకదానితో మరొకటి ముడిపడి యుండినవి.

**తప్పతాగటం** (*kōmos*) గ్రీకు దేవతలకు అంకితము చేయబడిన పండుగల సమయంలో మద్యపానం సేవించి ఆ మీదట ఒక విధమైన ఆనందోత్సాహంలో మునిగిపోవడమును సూచిస్తుంది. ప్రత్యేకంగా Dionysus అనే సురాపాన దేవతలకు చేయబడుచుండిన ఆరాధన సమయంలో ఇటువంటి విషయాలు జరుగుచుండినవి. కాబట్టి ఏదైన విందులు వినోద కార్యక్రమాలు నిర్వహింపబడినప్పుడు క్రైస్తవుడు తనతో కూడ సహచరించు వ్యక్తిని బహు జాగ్రత్తతో ఎంపిక చేసుకొనవలసిన అవసరం ఏర్పడింది. **త్రాగుబోతుల విందులు** (*potos*) ఇంతకు మునుపటి దానితో దగ్గరి సంబంధంగల పదమై యున్నది, కాని మతపరమైన సంకేతాలు లేనిదై యున్నది. ఈ పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడింది, కాని లౌకిక ప్రపంచంలో ఇది ద్రాక్షారసము సమృద్ధిగా సరఫరా చేయబడుటకు అందుబాటులో ఉండిన వినోదంతో కూడిన విందులను సూచిస్తుంది. మద్యము సేవించుటకును లైంగిక అక్రమ సంబంధాలకును గల సన్నిహిత సంబంధం, చెప్పుకోదగిన విషయమేమీ కాదు. విశ్వాసులు దూరంగా ఉండవలసిన ఈ వ్యసనముల జాబితాను పేతురు **చేయదగని విగ్రహపూజలతో** ప్రమాదవశాత్తు ముగించడం లేదు. పేతురు పాఠకుల రక్తంలో విగ్రహారాధన అంతర్భాగమై యుండింది. వారంతా ఒకప్పుడు విగ్రహారాధికులే. గ్రీకులు మరియు రోమనులకు కూడ సమష్టిగా సంబంధించినవై యుండిన దేవతల ఆరాధన, దుర్నీతితో కూడిన ప్రవర్తనలను దూరంగా ఉంచుటకు బదులుగా, అదే వాటికి ఒక గొప్ప మూలాధారమై యుండింది. విగ్రహారాధన అవమానకరమైనదై యుండింది; అది "చేయదగనిదై" యుండింది ఎందుకనగా దాని వలన సృష్టికే కర్తయైన దేవుడు అగౌరవపరచబడ్డాడు. ఇంతేగాక, మానవత్వ లక్షణాన్ని నశింపజెయు నడవడిని అది అనుమతించింది మరియు ప్రోత్సాహించింది. పిల్లలను బహిరంగంగా వదిలిపెట్టుట మొదలుకొని, ఖడ్గములతో మల్లయుద్ధం చేయడమునకు సంబంధించిన పోటీలు, ఉన్మత్తతో కూడిన ప్రమోదముల వరకు, దేవతల నుంచి ఎటువంటి అభిశంసనమైన మాట కూడ లేకుండా, గ్రీకుల ప్రపంచంలో చోటుచేసుకొనుచుండినవి.

### అన్యమతారాధికుల జవాబుదారీతనము (4:4–6)

**4 అపరిమితమైన ఆ దుర్వ్యాపారమునందు తమతోకూడ మీరు పరుగెత్తకపోయినందుకు వారు ఆశ్చర్యపడుచు మిమ్మును దూషించుచున్నారు. 5 సజీవులకును మృతులకును తీర్పుతీర్చుటకు సిద్ధముగా ఉన్న వానికి వారుత్తరవాదులైయున్నారు. 6 మృతులుశరీరవిషయములో మానవరీత్య తీర్పు పొందునట్లును ఆత్మవిషయములో దేవునిబట్టి జీవించునట్లును వారికికూడ సువార్త ప్రకటింపబడెను.**

ఇప్పుడు పేతురు ఆలోచనలు అన్యమతారాధికుల సమాజము యొక్క లక్షణమైయుండిన, తన పాఠకులు పూర్వము అవలంబించుచుండిన, భక్తిహీనమైన జీవితము నుంచి, విశ్వాసులు విగ్రహారాధన మరియు దుర్నీతి సంబంధమైన విషయాలలో పాల్గొనుచుండుట కొనసాగవలెనని అన్యమతారాధికులు పట్టుబడిన విషయం వైపు మళ్లుతున్నాయి. విడువబడిన వారి వలె ఒంటరిగా జీవించడానికి అలవాటుపడినవారు, ఇతరులు వారి జీవిత విధానాల్లో పాల్గొంటూ దానిని రూఢిపర్చితే తప్ప, వారు తరచుగా అసౌకర్యమును ఎదుర్కొనుచుండిరనేది హాస్యాస్పదంగా ఉన్నది. అన్యమతారాధికుల దుర్నీతి విషయాలలో పాల్గొనడానికి విశ్వాసులు నిరాకరించినప్పుడు, వారు కయీను వలె ప్రవర్తించారు (1 యోహాను 3:12), సత్ప్రవర్తనగలవారి జీవితములు దుర్నీతి విషయాలలో పాల్గొనుచుండిన వారి జీవితాలపై దోషారోపణ చేయుచున్నట్టుగా ఉండినందున వారిని ద్వేషించారు.[2]

**వచనము 4.** సమీప సంబంధములతో దగ్గర దగ్గరగా ఉండిన గ్రీకు పట్టణములలో ప్రజా జీవితం ఎంత సేపూ వారి దేవతలకు అంకితం చేయబడిన పండుగలు, ఆటలు, మరియు మతపరమైన వేడుకలతో కూడినదై యుండింది. ప్రజా పండుగల్లోని అల్లరితో కూడిన ఆటపాటల్లోను, ఆనందోత్సాహాల్లోను తలమునకలైయుండినవారు పేతురు ఇందాకనే ఖండించిన విషయాలు – మద్యపానము మరియు దురాశలు – అభ్యసించారంటే అది అసాధారణమైన అంశమేమీ కాదు. ఇవ్విధమైన జీవిత విధానానికి క్రైస్తవులు స్పష్టంగా, శాశ్వతంగా స్వస్తిచెప్పటం వలన వారు అవినీతికరమైన అనేక పౌర సంఘటనలలో పాల్గొనుట వారికి అసాధ్యమయ్యింది. అయితే అవిశ్వాసులు దీనిని మరొక విధంగా ఎంచారు, వారి దృష్టిలో అది అక్రమశీలమయ్యింది. కేవలము క్రైస్తవ విశ్వాసిగా మాత్రమే మారుట వారిలో ఎక్కువ అభ్యంతరకరమైన ఆసక్తిని పుట్టించలేదు. క్రైస్తవులు వారి మతము విషయంలో సహేతుకంగా క్రమరహితమైనవారై యుండియుంటే, క్రైస్తవేతరుల పొరుగువారు గాని లేదా వారి బంధువులలో ఎవరైనా గాని యేసును దేవుడుగా ఆరాధించడం, అవిశ్వాసులకు అది అరుదుగా ఒక అభ్యంతరకారణమై యుండేది. గ్రీకుల సంస్కృతిలో ఇతర దేవతలకు ఎల్లప్పుడు ప్రవేశముండింది. ఏదియేమైనా, పాత సాంప్రదాయాలు నిస్సారమైనవి మరియు ప్రాచీన దేవతలు శూన్యమే అన్నట్టు, అదే ప్రజలు ఒక బహిరంగ ప్రజా సంఘటనా ఆహ్వానమును నిరాకరించినప్పుడు, వారు దానికి దూరంగా ఉండినప్పుడు, అన్యమతారాధికులు **ఆశ్చర్యపడిరి**. ఒక క్రొత్త దేవుడు కాదు, కాని క్రైస్తవులు స్వాధికారంతో చెప్పుచుండిన విషయాలు: దేవుడొక్కడే. ప్రాచీన దేవతలు శూన్యమే, అను విషయాలు వారి మనస్సులకు కష్టం కలిగించాయి. వారి పొరుగువారు మరియు స్నేహితులు పౌర కార్యక్రమాల్లో పాల్గొనడానికి నిరాకరించినప్పుడు, అది వారికి మనస్సు కష్టం కలిగించింది. అంతకుమించి, అది వారిని అవమానపరచింది. క్రైస్తవ్యముపై ఆ రోజుల్లో పడిన సంస్కృతిపరమైన ప్రతికూల ప్రభావం, ఈ రోజుల్లో కూడ పడుతూనే ఉన్నది.

నజరేతువాడైన యేసు బోధలు, విషయేచ్ఛలలో నిమగ్నులైయుండిన వారి దుర్నీతిని మరియు అన్యాయాన్ని సవాలు చేసాయి, చేస్తూనే ఉన్నాయి. యేసును మొక్కుబడి తీర్చుకున్నట్లుగా నిజాయితీలేకుండా సేవించడానికి పేతురు ఏమాత్రమును ఇష్టపడుట లేదు. ఎవడైనను క్రీస్తును సొంతం చేసుకుంటూనే వాడు పూర్వము అభ్యసించుచుండిన **అపరిమితమైన దుర్వ్యాపారముల యందు** అన్యమతారాదికులైన పొరుగువారితో కూడ

**పరుగెత్తజాలడు.** "అపరిమితమైన దుర్వ్యాపారములు" అని అనువదింపబడిన పదము *anachusis*, అక్షరార్థంగా ఒక "వరద" అని అర్థమిస్తుంది. ఒకడు అన్యమతారాధికుల లక్షణమై యుండిన నిర్లక్ష్యంతో కూడిన విచ్చలవిడితనంగల జీవితమను అదే వరదలోనికి ఆసక్తితో "వారితో కూడ పరుగెత్తనందుకు" వారు "ఆశ్చర్యపడిరి." ఎఫెసీయులకు 5:18లో, పౌలు "దానిలో [వ్యాపించిన]" (*asōtia*) అని అనువదింపబడిన ఇదే పదాన్ని ప్రయోగించాడు. పేతురు వలెనే, పౌలు ఈ పదమును మద్యపానముతో జోడించాడు.

అది మామూలు జీవితమని లోకం అంగీకరించు ప్రవర్తనపై వారి జీవితములు నేరారోపణచేయు విధంగా క్రైస్తవులు జీవించవలెనని పేతురు పలుకులు వారిని సవాలు చేస్తున్నాయి. ప్రజలు మద్యపానము, మాదకద్రవ్యాలు, లైంగిక దుర్నీతి, మరియు దౌర్జన్యముతో వారి సొంత జీవితములనే గాక ఇతరుల జీవితములను కూడ చవకబారైనవిగా చేస్తూ నాశనము చేయునప్పుడు దేవుడు దుఃఖిస్తాడు. దేవుని ప్రజలు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనకూడదు. లోకముపై నేరారోపణ చేయడం మూలాన లోకాన్ని మనకై మనమే శత్రువుగా మార్చుకొనుచున్నామని భయపడువారు, యేసు ప్రభువు పలికిన మాటలు జ్ఞాపకం చేసుకొనడం ఎంతైనా యోగ్యమైనదే: "మనుష్యులందరు మిమ్మును కొనియాడునప్పుడు మీకు శ్రమ, వారి పితరులు అబద్ధ ప్రవక్తలకు అదే విధముగా చేసిరి" (లూకా 6:26).

లోకముపై నేరారోపణ చేయబడు విధంగా విశ్వాసులు జీవించినప్పుడు, లోకము వారిని దూషిస్తుందని వారు ఎదురుచూడవచ్చు. **వారు మిమ్మును దూషించుచున్నారు** అనే పదజాలము గ్రీకులో ఒక్కటే మాటయై యున్నది. అక్షరార్థముగా చూచినప్పుడు అది ఎక్కువగా, "దూషించుట" (from *blasphēmeō*) అని అర్థమిస్తుంది. పవిత్రమైనదానిని మరియు పరిశుద్ధమైనదానిని దుర్భాషలాడుట/దూషించుట అని అర్థమిస్తుంది. ఒకడు దేవుని నామమును నిందించినప్పుడు వాడు దూషణ చేయుచున్నాడు, కాని వారి పేరును నిందించడమంటే అది దేవుని దూషించినట్లే అవుతుంది ఎందుకనగా దేవుడు తన ప్రజలతో అంతగా ఏకమై యున్నాడు. అపొస్తలుల కార్యములు 9:4లోని వాక్యభాగము ఆసక్తికరమైన సమాచారమును అందజేయునదై యున్నది. తార్సువాడైన సౌలు క్రైస్తవులను హింసించుచుండెను. కాని దమస్కు మార్గంలో యేసు అతనితో మాటలాడినప్పుడు, యేసు, "సౌలా, సౌలా, నీవేలా నన్ను హింసించుచున్నావు?" అని అడిగాడు (అపొస్తలుల కార్యములు 9:4). అవిశ్వాసులైనవారు దేవుని ప్రజల నామమును దూషించినప్పుడు, వారు దేవునిచే దూషిస్తున్నారని చెప్పడానికి పేతురు వెనుకంజవేయలేదు.

**వచనము 5.** పేతురు సంబోధిస్తున్న క్రైస్తవులు వారి పొరుగువారైన అవిశ్వాసుల చేత వారిపై అన్యాయంగా మోపబడుచుండిన అపనిందల గూర్చి తమ్మునుతాము ఆందోళన పర్చుకొనాల్సిన అవసరం లేకుండింది. ప్రతీకారము తీర్చుకొనుట ఎన్నటికీని వారి ప్రత్యేక హక్కు అయియుండకూడదు. "'పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును' అని **ప్రభువు** చెప్పుచున్నాడు (రోమీయులకు 12:19). **వారు** ప్రభువైన యేసు క్రీస్తుకు **ఉత్తరవాదులై యున్నారు**. ఆయన ప్రతి ఒక్కరికి నీతిమంతముగా **తీర్పు తీర్చి** ఆ మీదట తగిన దండన నిచ్చును. దేవుని నెదిరిస్తూ ఆయన ప్రజలను అపఖ్యాతిపాలుజేయువారు తాము చేయుచుండు పనులను లెక్క ఒప్పజెప్పవలసినవారై యున్నారు.

క్రొత్త నిబంధన యందంతటిలోను, దయతలచని ఒక ప్రధానాంశమున్నది: దేవుని తీర్పు వర్తమాన కాల యుగమును అంతమొందిస్తుంది. కొంత మేరకు, దేవుని తీర్పు అప్పుడే మొదలయ్యింది. పాపములో జీవించుచున్నవారు వారి పాపముల ప్రతిఫలమును ఈ జీవితంలోనే భరించాల్సి వుంటుంది. ఇంకా, ఈ లోకంలో న్యాయమనేది ఎల్లప్పుడు ప్రబలముగా ఉండదు; ప్రభువు దినాన అది ప్రబలంగా ప్రబలుతుంది. పేతురుకైతే, నిశ్చయంగా రానైయున్న తీర్పు, "మానవుని జవాబుదారీతనము మరియు ఇక్కడి మరియు ఇప్పటి జీవితంలో అంతర్భాగమైనవైయున్న సమస్త తప్పులపై చివరకు న్యాయమే విజయమొందుననే నిశ్చయతను ఉద్ఘాటిస్తుంది."[3]

దూషించువారు "ఉత్తరవాదులై యున్నారనేది" మాత్రం నిశ్చయం. ఇంతకూ వారు ఎప్పుడు లెక్క ఒప్పజెప్పుతారనే ప్రశ్న, అది తరువాతి విషయం. ప్రభువు త్వరలో రానైయున్నాడని, రావాలని పేతురు ఎదురుచూసాడు. యేసు న్యాయాధిపతిగా ఇహమునకు తిరిగి రాడానికి **సిద్ధంగా** ఉన్నాడు (4:7 చూడుము). అయితే ఖచ్చితంగా ఆయన ఎప్పుడు తిరిగి వచ్చునను విషయం గూర్చి అపొస్తలుని మనస్సులో పొరపాటైన ప్రవచనవాక్కు లేదు, ఆధునిక బోధకులలో కొందరు అనుకరించడానికి ఇది మనస్సు విప్పి మాటలాడబడని ఒక విషయమై యున్నది. క్రైస్తవులు ప్రభువు రాకడ సమయం గూర్చి కచ్చితంగా తెలిసికొనడం కంటె ప్రభువు ఏ సమయంలోనైనా రావచ్చునని ఎదురుచూస్తూ బ్రతుకడమే ముఖ్యము. ఈ పుడమిపై గల జీవితం నిండుగా మెండుగా వికసించిన రీతిలో ఉన్నప్పుడు ప్రభువు తిరిగి వస్తాడు. అది నోవాహు దినములలో, అనగా జలప్రళయానికి ముందుండిన జనులు తినుచు త్రాగుచు, పెండ్లాడుచు పెండ్లి కియ్యబడుచు ఉండిన రీతిగా (లూకా 17:27) జరుగుతుంది. దేవుడు **సజీవులకును మృతులకును తీర్పు తీర్చును**. ఆయన తిరిగి రాక మునుపే మరణించువారు, తిరిగి లేపబడి ఆత్మసంబంధమైన శరీరములతో ఐక్యపరచబడుదురు (1 కొరింథీయులకు 15:44). ఆయన తిరిగి వచ్చినప్పుడు సజీవులై యుండువారు, కొనిపోబడి (1 థెస్సలొనీకయులకు 4:17) ఆత్మసంబంధమైన శరీరములతో ఐక్యపరచబడుదురు. దేవుని జనులను అన్యాయముగా హింసిస్తూ, దుర్భాషలాడువారు "లెక్క ఒప్పజెప్పుదురు."

**వచనము 6.** నానా విధాల అర్థవివరములుగా పరిణమించిన ఈ వచనంతో కొన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ఈ క్రింది వ్యాఖ్యానము వాటన్నిటి గూర్చి ఇప్పుడు ఆలోచించాలని ప్రయత్నించడంలేదు. దానికి బదులుగా, సాధ్యమగుటకు ఎక్కువ అవకాశాలున్న రెండు ప్రధానమైన విషయాలపై దృష్టి కేంద్రీకరింపబడుతుంది. ఈ వచనానికి అర్థవివరము చెప్పడంలో దాని సందర్భమునుబట్టి మొదటి కష్టం మొదలవుతుంది. క్రీస్తు "సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు సిద్ధముగా ఉన్నాడని" అపొస్తలుడు గమనిస్తున్నాడు (4:5). ఇంకా, ప్రభువు అతి త్వరలో రానైయున్నాడని పేతురు మరియు అతని పాఠకులు ఎదురుచూచుచుండిరనేది స్పష్టంగా ఉన్నది (4:7).

సంబంధిత విషయం గూర్చి థెస్సలొనీకయులలో తలెత్తిన అవే సమస్యలు పేతురు పాఠకులలో సహితం తలెత్తియుండవచ్చు (1 థెస్సలొనీకయులకు 4:13–18). వారిలో కొందరు మృతిచెందారు, అయినను ప్రభువు తిరిగి రాలేదు. ప్రభువు రాకమునుపే మరణించినవారు, ఆయన తిరిగి వచ్చినప్పుడు సజీవులుగా ఉండువారు ఆనందంగా

అనుభవించుచుండు అదే రక్షణలో పాలుపంచుకొంటారా? మరణించినవారికి తీర్పు తీర్చబడుట గూర్చిన అభిప్రాయం అనేక ప్రశ్నలు లేవదీసింది గనుక, భక్తిహీనులై యుండి మరణించినవారి నుంచి ప్రభువు లెక్క అడుగుననియు, మరొక ప్రక్క నమ్మకమైనవారుగా జీవించిన మృతులను రక్షించుననియు పేతురు తన పాఠకులకు అభయమిచ్చుచున్నాడు. **ఈ ఉద్దేశమునుబట్టి** (యేసు దుర్మార్గులకు తీర్పు తీర్చవచ్చు, అదే సమయంలో విమోచింపబడినవారిని రక్షించుననే ఉద్దేశం) **మృతులైన వారికి కూడ సువార్త ప్రకటింపబడెను**.

సువార్త ప్రకటించినవారిలో ఏ ఒక్క నిర్దిష్టమైన బోధకుడైనను అపొస్తలుని మనస్సులో ఉన్నట్టు అగుపించుటలేదు. NASB అనిర్దిష్ట కాలమును సూచించు కర్మార్థకక్రియా పదమును (*euēngelisthē*) భావక్రియగా పరిగణలోనికి తీసికొనుచున్నది, తత్ఫలితంగా దాని అనువాదం, "సువార్త ప్రకటింపబడుచుండింది"గా మారింది, కాని కొందరు ఈ అనువాదంతో సంతృప్తి చెందడంలేదు. వారు సందర్భమునే ఆధారం చేసుకొని సువార్త ప్రకటింపబడుట గూర్చి పేతురు మనస్సులో ఉండిన తలంపు యేసు ప్రభువు ప్రకటించిన సువార్తను గూర్చినదే అని తర్కిస్తున్నారు. 4:5 ప్రకారం, న్యాయాధిపతియై యుండేవాడు, యేసు. అందువలన 4:6లో (తర్కము ఈ విధంగా కొనసాగుతుంది) సువార్తను ప్రకటించినవాడు యేసే అయియున్నాడు. ఈ వచనములోని భావం, "ఏలయనగా ఈ ఉద్దేశము కొరకైన సువార్త *యేసు* చేత మృతులైనవారికి సహితము ప్రకటింపబడుచుండెను" అయియున్నదని వారు ఎంచుదురు. పేతురు 3:19, 20లో చెప్పిన విషయన్నే, 4:6 మరింత విస్తరించి చెప్పుచున్నదనేది వాదనయై యున్నది. పేతురు, "చెరలో ఉన్న ఆత్మల యొద్దకు వెళ్లి వారికి ప్రకటించెను" అని చెప్పాడు. యేసు సిలువ మీద మరణించిన మీదట పునరుత్థానుడై తిరిగి లేవక మునుపు, వ్యక్తిగతంగా మృతుల లోకానికి వెళ్లివచ్చాడనే దృక్పథానికి రెండు వాక్యభాగాలూ తమ మద్దత్తు పలుకుతున్నాయి.

3:19, 20పై గల వ్యాఖ్యానము సూచిస్తున్నట్టుగా, బైబిల్‌లోని ఇతర చోట్ల స్పష్టంగా వ్యవస్థాపింపబడిన సిద్ధాంతముల పట్ల, *Descensus* సిద్ధాంతము అని పిలువబడేది, దాని విరుద్ధోకులను ఏమియు తెలియజెప్పడంలేదు. ఏదియేమైనా, ఆయన శరీరధారి కాకమునుపు జీవించియుండిన నమ్మకమైనవారికి ఏదో ఒక విధమైన ప్రకటన చేయాలను ఉద్దేశంతో యేసు వెళ్లాడని 4:6 భావిస్తున్నదనేది కనీసం ప్రశ్నార్థకమైనదై యున్నది. 3:19, 20లో "బోధించెను" లేక "ప్రకటించెను" అని అనువదింపబడిన మాట *kērussō* అయియుండగా, 4:6లోని మాట, "సువార్తను ప్రకటించు" అని అర్థమిచ్చు *euangelizō* అయియున్నదనేది గమనార్హమైన సంగతై యున్నది. యేసు విజయాన్ని ఘోషించడానికి మృతుల లోకానికి వెళ్లాడనేది ఊహాతీతమైనది కాదు, కాని పాపులైన వారికి రక్షణ నిమిత్తము మరొక అవకాశమును ఇవ్వడానికే అక్కడికి వెళ్లాడనేది ఊహాతీతమైన విషయమై యున్నది. సర్వసాధారణంగా, సువార్త ప్రకటింపబడుతుందంటే, అది రక్షణ అనుగ్రహింపబడుతుందను ధ్వనింపు నిస్తుంది. రక్షణ, ఒకని విశ్వాసము మరియు ఈ లోకంలోని జీవితము యొక్క ఫలితమైయున్నదని పేతురు తన పత్రికలో మరొక చోట సుస్పష్టం చేసాడు (1:8, 9, 17).

KJV, NASB, మరియు NIV అనువాదాల్లో (వ్యాకరణ) కాలములో కనబడుతున్న మార్పు ఈ వచనాన్ని అర్థంచేసికోడానికి సహాయకరంగా ఉంటుంది. గతంలో "మృతులైన

వారికి సువార్త ప్రకటింపబడెను.” అనగా, వారు మృతినొంది యున్నారు, కాని వారికి సువార్త ప్రకటింపబడినప్పుడు వారు మృతినొందలేదని మరొక మాటలో చెప్పుకొనవచ్చు. ఈ లోకంలో ఉన్నప్పుడు యేసును నిరాకరించువారికి, వారు మరణించిన మీదట విమోచన అనుగ్రహింపబడుతుందని క్రొత్త నిబంధన బోధించడం లేదు. హెబ్రీ పత్రిక రచయిత, “మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను ఆ తరువాత తీర్పు జరుగునని” స్పష్టంగా చెప్తూతున్నాడు (హెబ్రీయులకు 9:27). మనము NRSVలో మరి ఎక్కువ అక్షరార్థముగా నున్న, “ఏలయనగా మృతులకు సహితం సువార్త ప్రకటింపబడుటలో గల కారణం ఇదే” అనే అనువాదమును అనుకూలించుకొన్నప్పటికిని, వారికి సువార్త ప్రకటింపబడుచుండిన సమయంలో మృతులైన వారికి కాదు, కాని ఇప్పుడు మృతులైనవారికి బోధింపబడిందనేదే దాని అంతర్భావంగా నిలిచియుంటుంది. యేసు సిలువవేయబడినప్పటి నుంచి పునరుత్థానుడై తిరిగి లేచేంత వరకుండిన మధ్య కాలంలో తన సమయాన్ని ఎచ్చోట గడిపాడో యను తన పాఠకుల ప్రశ్నలకు సమాధానమియ్యడానికి పేతురు తన పత్రికను రచించడం లేదు. ప్రభువు ప్రత్యక్షమైనప్పుడు **వారు ఆత్మ విషయములో బ్రతికింపబడినవారై యుండాలని** అభయమిచ్చుటకు ఆయన రచించాడు.

పేతురు పాఠకులు సిలువ సందేశమున వినినందు వలన ఎంతో ధన్యులయ్యారు. ఆయన “సువార్త” అను మాటను ఉపయోగించాడు, అయితే క్రీస్తు మరణించుట, పాతిపెట్టబడుట, మరియు పునరుత్థానుడై తిరిగి లేచుట గూర్చి నిర్బంధింపబడిన అవగాహనతో కాదు, కాని రక్షణను తెచ్చిపెట్టు క్రీస్తును గూర్చిన సందేశము యొక్క విశాల అవగాహనతో దానిని ఉపయోగించాడు. సువార్త అనగా, సమస్త మానవాళిని తన నిమిత్తము విమోచించుటకై దేవుడు తన అద్వితీయ కుమారుని పంపించడం ద్వారా తన వాగ్దానమును నెరవేర్చాడను సందేశమై యున్నది. సహజంగానే, యేసును గూర్చి తెలియజెప్పు ప్రబోధం, శుభ వర్తమానం, సువార్తయై యున్నది. గనుక, పై మాటలు “మృతులైన వారికి సహితం, ఆయన ప్రకటింపబడెను” అని వ్రాయబడినట్లయితే, “మృతులైన వారికి సహితం సువార్త ప్రకటింపబడెను” అనే అనువాదం మరింత మెరుగైనదవుతుంది. అపొస్తలుడు సూచిస్తున్న “మృతులైనవారు” యేసు వారికి ప్రకటింపబడినప్పుడు మృతిచెందలేదు, కాని ప్రభువు న్యాయాధిపతిగా రాకమునుపు వారు మృతిచెందారు. అభయమిచ్చు అవసరం ఇందులోనే ఉన్నది. పేతురు మనస్సులో మెదులుచుండిన “మృతులైనవారు,” ప్రత్యేకించి మృతిచెందిన క్రైస్తవులై యుండిరి. విశ్వాసులైనవారికి 4:6 ఎంతో గొప్ప అభయమిచ్చు వాక్యమైయున్నది.

మొదటి పేతురు 4:6, 3:19, 20తో ఈ క్రింది రెండు విధాల్లో, ఏదో ఒక విధంగా సంబంధంగలదై యున్నది: (1) 3:19, 20, యేసు మృతులకు వ్యక్తిగతంగా నోవాహు (వ్యక్తిత్వం) ద్వారా ప్రకటించాడని అర్థమిచ్చుచున్నట్లయితే, సాదృశ్యమును ఈ వచనం మరింత విస్తృతం చేస్తుంది. అలాగైతే, పాత నిబంధనలో ప్రవక్తలు మరియు ప్రేరేపింపబడినవారి చేత బోధింపబడిన మరియు ప్రకటింపబడిన సకల ఉపదేశములు, ఒక విధంగా, వారికి క్రీస్తు “సువార్త ప్రకటించుట”యై యున్నదని అర్థంచేసికొనవలసి వస్తుంది. క్రీస్తు “సువార్త ప్రకటించినవారు” (3:19, 20), ఈ వచనములోని “మృతులు” అయియున్నారు. తన పాఠకులు ఈ వచనాన్ని అర్థం చేసికొనవలెనని పేతురు ఉద్దేశించిన అనువాదం కూడ ఇదే అని మేము నమ్ముతున్నాము. (2) 3:19, 20, యేసు సిలువవేయబడిన నాడు

మొదలుకొని పునరుత్థానుడగు వరకుండిన మధ్య కాలంలో ఆయన మృతుల లోకానికి వెళ్లాడని అర్థమిచ్చుచున్నట్లయితే, 4:6 యొక్క అర్థం, గతంలో నమ్మకమైనవారుగా జీవించినవారికి యేసు తన విజయాన్ని సిలువ మీద ఉన్నప్పుడే ప్రకటించాడని అవుతుంది. గతంలో మృతిచెందినవారు క్రీస్తునందలి విశ్వాసము ద్వారా మాత్రమే రక్షింపబడగలరు. కాబట్టి వారు విశ్వసించి రక్షింపబడునట్లు ఆయన వారికి తన విజయాన్ని ప్రకటించాడు. మృతులైన వారందరు సువార్త విని దాని చేత రక్షింపబడినారనేది లేక, అవిధేయులైనవారికి సహితం మరొక తరుణం అనుగ్రహింపబడుతుందనేది బోధ కాదు. విశేషంగా, అది క్రీస్తు మరణించక మునుపు జీవించిన నమ్మకమైనవారు వినగలుగుదురు, విశ్వసించగలుగుదురు మరియు రక్షింపబడగలుగుదురను విషయమై యున్నది. మృతులైనవారికి ప్రకటింపబడి, వారి ఇహలోక జీవిత కాలములో నమ్మకమైనవారైయుండిన వారి జీవితములకు తీర్పుగా పరిణమించిన ఇదే ఘోషణ, వారి ఇహలోక జీవితములో విశ్వసించక అవిధేయులైనవారికి ఒక మరణ దండనయై యుండును.

మృతులైనవారు, **శరీర విషయములో మానవరీత్య తీర్పు పొందిన** వారికి యేసు ప్రకటించాడని పేతురు చెప్పుచున్నవారు, "ఆత్మ విషయములో జీవించునట్లు" వారికి ప్రకటింపబడెను. "శరీర విషయములో మానవరీత్య తీర్పు పొందుట" అనగా అర్థమేమీ? NASB "మానవ రీత్య" (*kata anthrōpous*) అను పదజాలమును, "మానవుల రూపము ప్రకారము" లేక "మానవ క్రమ ప్రకారము" అని అర్థంచేసుకుంటుంది. మానవులందరి వలెనే వారు కూడ మరణానుభవములో అందరితో పాటు పాలుపంచుకొనుచుండినప్పటికిని, మరణము వారి విషయంలో, అంతటిలో అంతమయిన అంశం కాదని పేతురు క్రైస్తవులకు అభయమిచ్చుచున్నాడు. పాపాము యొక్క జీతముగా, వారు క్రైస్తవులైనా లేదా క్రైస్తవేతరులైనా, సకల మానవులు ఒకే విధంగా మరణిస్తారు. వారు, సకల మానవుల వలెనే, మరణమును రుచిచూచినప్పటికిని, యేసు క్రీస్తు ప్రత్యక్షమైన దినాన ఆయన వారిని విమోచించుననేదే విశ్వాసులకు ఇయ్యబడుచున్న హామీయై యున్నది. NRSV అనువాదం కొంత వరకు శబ్దాడంబరముగలదై యున్నప్పటికిని, దానిలోని అవగాహన మాత్రం గంభీరంగా ఉన్నది: "... అందరికి తీర్చబడినట్లే వారికి కూడ మానవరీత్య తీర్పు తీర్చబడినప్పటికిని, ఆత్మ విషయంలో దేవుడు జీవించుచున్నట్లుగా వారు జీవించుదురు." క్రైస్తవులు "మానవ రీత్య తీర్పు తీర్చబడుదురు" అనగా, వారు, మానవులందరి వలెనే, మరణిస్తారని అర్థం. అవిశ్వాసులైనవారి భౌతిక జీవితముల మీద దాని ప్రభావం చూపించినట్లే, పాపము విశ్వాసుల భౌతిక జీవితముల మీద దాని ప్రభావం చూపిస్తుంది. ఏదియేమైనా, విశ్వాసి విషయంలో, అంతటితో కథ ముగియలేదు. క్రీస్తు న్యాయాధిపతియై యున్నాడు గనుక, "వారు ఆత్మ విషయములో" **దేవుని చిత్త ప్రకారము** బ్రతుకుదురు.

## అంతము సమీపమై యున్నది (4:7-11)

**[7]అయితే అన్నిటి అంతము సమీపమైయున్నది. కాగా మీరు స్వస్థ బుద్ధిగలవారై, ప్రార్థనలు చేయుటకు మెలకువగా ఉండుడి. [8]ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి.**

**[9]సణుగుకొనకుండ ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి. [10]దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహనిర్వాహకులైయుండి, యొక్కొక్కడు కృపావరము పొందిన కొలది యొకనికొకడు ఉపచారము చేయుడి. [11]ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను; ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తుద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమెన్.**

గతంలో వారిని గుర్తింపుతో వర్ణిస్తూ వుండిన పాపములను వారు విడిచిపెట్టవలెనని పేతురు తన పాఠకులను విన్నవించుకుంటున్నాడు. వారిని అణగద్రొక్కినవారు సజీవులకును మృతులకును తీర్పు తీర్చు దేవునికి లెక్క ఒప్పజెప్పవలసినవారై యున్నారని ఆయన వారికి గుర్తుచేస్తున్నాడు. అంతమాత్రమేగాక, వారు చావునకు లోనైనవారైనప్పటికిని, యేసు వారిని ఆత్మవిషయములో బ్రతికించునని ఆయన వారికి అభయమిచ్చాడు. కాబట్టి వారి బృహత్కార్యము యొక్క అత్యావశ్యకత గూర్చి ఆయన వారికి ఇప్పుడు మరొక పర్యాయం గుర్తుచేయాల్సిన సమయం వచ్చింది. క్రీస్తు ప్రత్యక్షమయ్యే సమయం సమీపించింది, కాని ఈ మధ్య కాలంలో వారు దేవుని రాజ్యమునకు తగిన విధంగా జీవించవలసినవారై యుండిరి. జీవితమనేది సేవ, ఒకరి యెడల మరొకరికి గల అనురాగం, మరియు దేవుడు మహిమపరచబడుటనుబట్టి గుర్తింపబడవలెను.

**వచనము 7.** ప్రభువు మేఘావృతమైనవాడై తిరిగి ప్రత్యక్షమగుటకును, అనిశ్చయమైన భవిష్యత్తు, మరియు ఆయన రాకడ తప్పదను ఒప్పింపు మధ్య చెప్పుకోదగినంత భేదమున్నది. అది క్రైస్తవులకు, ప్రభువు రాకడ సమీపంగా ఉండింది (1 కొరింథీయులకు 7:29; ఫిలిప్పీయులకు 4:5; యాకోబు 5:8). **అన్నిటి అంతము సమీపమైయున్నది.** ఈ వచనానికి ఆత్మసంబంధమైన అర్థాన్ని అంటగట్టడం అన్యాయం అవుతుంది. ఇది ఒక విశ్వాసి యొక్క చావు సమీపంగా ఉన్నదను ప్రస్తావనకు సంబంధించిన విషయం కాదు. "అన్నిటి అంతము సమీపమై యున్నదని" చెప్పడం ఒక ఎత్తైతే, "ఒకడు ఏ సమయంలోనైనా చావవచ్చునని" చెప్పడం మరొక ఎత్తై యున్నది, ఈ రెండు వాంగ్మూలములకు చాలా తేడా ఉన్నది. "అన్నిటి అంతము సమీపమై యున్నదని" నమ్మినప్పుడు, ప్రజల జీవిత విధానమే మారిపోతుంది.

పేతురు మరియు తన పాఠకులు దేవుని బూర ఊదబడవలెనని వేచియుండిరి (1 థెస్సలొనీకయులకు 4:16). దొంగ రాత్రివేళ వచ్చినట్లుడు ప్రభువు ప్రత్యక్షమయ్యే సమయం (1 థెస్సలొనీకయులకు 5:2; 2 పేతురు 3:10), "సమీపముగా" ఉన్నదని వారు నమ్మారు. ఈ అభిప్రాయంతో కొందరు సమకాలీన క్రైస్తవులు మనస్సు నెమ్మదిలేనివారై యుంటున్నారు ఎందుకనగా పేతురు పొరపాటుపడ్డాడన్నట్లుగా ఇది అగుపిస్తుంది. రెండువేల వర్షములు గతించిపోయాయి. అయినను ఆయన ఇంకా రాలేదు. ఇటువంటి ఆలోచనా ధోరణి వాక్యభాగములోని అసలు విషయాన్ని అర్థంచేసుకొనదు. ప్రతి యుగములోని క్రైస్తవులు, ప్రభువు ఏ క్షణంలోనైనా తిరిగి రావచ్చునను దృక్పథంతో జీవించవలసినవారై యున్నారు. జాన్ ముర్రే ఇలా చక్కగా చెప్పుతున్నాడు, "యుగాంత శాస్త్ర సిద్ధాంతమునకు సంబంధించిన దృష్టికోణం ఎల్లప్పుడు లౌకికము మరియు తాత్కాలికమునై యున్న విషయాల యెడల గల మన వైఖరిని గుర్తించు లక్షణమై యుండవలెను."[4] "శుభప్రదమైన నిరీక్షణ

నిమిత్తము, అనగా మహా దేవుడును మన రక్షకుడునైన, యేసు క్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత" కొరకు ఎదురుచూచువారు (తీతు 2:13) పరిశుద్ధ జీవితములు జీవించడానికి ప్రేరేపింపబడుతున్నారు. అయితే ప్రభువు రాకడ సమీపంగా ఉన్నదనే ఒప్పింపు లేకుండా విశ్వాసులు దాని గూర్చిన ఎదురుచూపుతో ఎలా జీవిస్తారు? "అవును, త్వరగా వచ్చుచున్నానని ఆయన చెప్పుచున్నాడు. ఆమేన్. ప్రభువైన యేసూ, రమ్ము" (ప్రకటన 22:20).

మత్తయి 24; 25 అధ్యాయాల్లో, "ఒలీవల సుదీర్ఘ ప్రసంగము" అని పిలువబడు ఉపన్యాసములో, యేసు ప్రభువు ఆయన తిరిగి రావడం గూర్చి తన శిష్యులతో సుదీర్ఘంగా ముచ్చటించాడు. ఆయన రాకడ విషయంలో ఖచ్చితమైన సమయం గూర్చిన మీమాంస నిరర్థకమని హెచ్చరించిన తరువాత (మత్తయి 24:26), ఆయన సంబంధిత ఉపమానముల పరంపరలను కొనసాగించాడు. వాటిలో ఒక దాసుని యజమానుడు, వాడుకొనని సమయంలో వాని యజమానుడు తిరిగి రావడం గూర్చిన ఉపమానము, ఒకటి. ఈ ఉపమానములో పేర్కనబడినట్లు యజమానుడు తిరిగి వచ్చిన సందర్భమును క్రీస్తు యొక్క సొంత రాకడకు సాదృశ్యంగా తీసుకొని, ఇహలోక విషయాలు, కొందరు అనుకొనుచున్న దాని కంటెను అతి శీఘ్రముగా అంతం కావచ్చునని ప్రభువు వారిని హెచ్చరించాడు (మత్తయి 24:45-51). మరొక ప్రక్క, ఆయన తన రాకడను ఆలస్యమూ చేయవచ్చు.

తరువాతి ఉపమానము ఐదుగురు బుద్ధిగల కన్యకలు, ఐదుగురు బుద్ధిలేని కన్యకల గూర్చినదై యున్నది. పెండ్లి కుమారుని రాకడ సమయం క్రీస్తు రాకడ సమయానికి సాదృశ్యంగా నిలుస్తుంది. ఇదివరకటి ఉపమానమువలె గాక, కొందరనుకొనుచున్న ప్రకారమైనదికాని సమయంలో ప్రభువు రావచ్చునని ఈ ఉపమానము ఉపదేశిస్తుంది (మత్తయి 25:1-13). యేసు మొదటి ఉపమానమును ముగించిన అదే మాటల్లో ఈ ఉపమానమును కూడ ముగించాడు: "ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు, గనుక మెలకువగా ఉండుడి" (మత్తయి 25:13). దేవుని తీర్పును గూర్చిన సమీపత్వము మరియు ఆలస్యము బైబిలంతటిలో బహు సున్నితంగా నిర్వహింపబడుతుంది. ప్రభువు దినము సమీపముగా నున్నది (యెషయా 56:1; జెఫన్యా 1:12; యోవేలు 3:14), అట్లయినను తీర్పు దేవుడు ఏర్పరచుకొనిన అనిశ్చయమైన భవిష్యత్ కాలం వరకు నెట్టివేయబడింది. యేసు ఉత్తరువును అనుసరిస్తూ, "అన్నిటి అంతము" ఎప్పుడు జరుగుతుందో పేతురు తన ఊహాకల్పన ప్రకారమైన సమయాన్ని చెప్పడంలేదు. తప్పనిసరిగా సంభవించు ప్రభువు రాకడ కొరకు ఎదురుచూస్తూ, క్రైస్తవులు నిరీక్షణతో జీవించుచుండవలెనని మాత్రమే ఆయన చెప్పుచున్నాడు. సంఘము యొక్క సిద్ధాంతము ప్రభువు తిరిగి వస్తాడనేది కాదు; అది, ప్రభువు త్వరలో తిరిగి వస్తాడనేదై యున్నది. క్రైస్తవులు అంత్య దినాల్లో జీవిస్తున్నారు. ప్రభువు రాకడను వారు, గంటల్లో ఎదురుచూడవచ్చు. విషయం ఇదైయున్నందునుబట్టి, వారు మంచితనము మరియు కనికరముతో పరిశుద్ధమైన జీవితములు జీవింపవలసినవారై యున్నారు.

పేతురు అంత్య కాలమును పేర్కొనినప్పుడు, యేసు యొక్క ఇహమందలి వెయ్యేళ్ల రాజ్య పరిపాలనను ఆయన ప్రస్తావించలేదనే విషయాన్ని మనము గమనించాలి. మహా శ్రమలు, క్రీస్తు విరోధి, హార్ మెగిద్దోను పేర్కొనబడలేదు. ఆయన "సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు సిద్ధముగా నున్నప్పుడు" (4:5) అది ప్రభువు ప్రత్యక్షత సమయమై యుండును.

అది "అన్నిటి అంతము" అయియుండును, అనగా భౌతిక విశ్వము అంతమవుతుంది, లేదా కనీసం మనకు తెలిసినంత వరకు మానవ జీవితం అంతమవుతుంది. ప్రభువైన యేసు క్రీస్తు మానవ చరిత్రలో ప్రత్యక్ష మయ్యాడు గనుక మానవాళి విమోచనార్థమైన దేవుని ప్రణాళిక ఇంతటితో పూర్తి అయ్యింది. ఇక మిగిలిందల్లా మహిమలో ఆయన తిరిగి రావడమే. ఆయన ప్రత్యక్షమైనప్పుడు ప్రతి మోకాలు ఆయన నామమున వంగుతుంది, ప్రతి నాలుక ఆయన ప్రభువని ఒప్పుకుంటుంది (ఫిలిప్పీయులకు 2:10).

అంత్యకాల విషయాల (ప్రభువు రాకడ, తీర్పు, మరియు తదనంతర నిత్యత్వము) గూర్చిన అధ్యయనము కొరకైన సాంకేతికపరమైన పదము, "యుగాంత శాస్త్రము" (eschatology). క్రొత్త నిబంధనలోని అంత్య కాల విషయాల గూర్చిన అధ్యయనము కేవలము భవిష్యత్తులో ఏమి జరుగనైయున్నదో అనే ఆసక్తికరమైన ఒక ఊహ మాత్రమే కాదు. ఇటువంటి ఊహ గూర్చిన ఊహాగానం వృథాయే. విశేషంగా, ప్రభువు తిరిగి వచ్చుట మరియు దాని తరువాత ఆయన తీర్పు తీర్చుట గూర్చిన ఆలోచనలు మనముందరము పరిశుద్ధమైన జీవితములు జీవించుటకుగల ఆవశ్యకతను నొక్కివక్కాణించుచున్నవి. ప్రభువు రాకడ "సమీపముగానున్నది" గనుక, క్రైస్తవులు **స్వస్థబుద్ధిగలవారై, ప్రార్థనలు చేయుటకు మెలకువగా ఉండగోరుదురు**. క్రొత్త నిబంధనలోని యుగాంత శాస్త్రము ఎల్లప్పుడు నీతితో కూడినదై యుంటుంది. అది పరిశుద్ధ జీవితమును కోరుతుంది.

"స్వస్థబుద్ధిగలవారై యుండుడి" (*sōphroneō*) మరియు "నింపాదియైన మనస్సుగలవారై యుండుడి" (*nēphō*) అనేవి ఒకే అర్థమునిచ్చు రెండు గ్రీకు విధివాచకముల అనువాదములై యున్నవి. అంత్య కాలమును గూర్చి మననము చేయడం వలన క్రైస్తవుడు సున్నితత్వముగలవాడై, పారదర్శకమైన ఆలోచనలుగలవాడై, మరియు ఆత్మనిగ్రహముగలవాడై యుంటాడు. 1 పేతురు 1:13లో, అపొస్తలుడు, "మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుడని" రాసాడు, దీనినే యింకా కొంచెం అక్షరార్థంగా చెప్పుకుంటే, "మీ మనస్సులు అనే నడుము కట్టుకొనియుండుడి" అని (KJV) చెప్పుకొనవచ్చు. అక్కడ కూడ, పేతురు, "నిబ్బరముగా ఉండుడి" అని చెప్పుచున్నాడు. "అన్నిటి అంతము సమీపముగా నున్నది" గనుక, ఒకడు వాని జీవితములో నుంచి పాపమును పూర్తిగా తొలగించుకొనాల్సిన సమయం రానేవచ్చింది; ఇప్పుడది భక్తిపూర్వకమైన జీవితమై యుండాలి. మరొక చోట అపొస్తలుడు, "ఇవన్నియులయమైపోవునవి గనుక, … మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెనని" రాస్తున్నాడు (2 పేతురు 3:11, 12).

నిశ్చల శక్తి కలిగియుండుట కొరకు చేయబడుచున్న విన్నపము ప్రార్థనకు ఉపోద్ఘాతమై యున్నది – అది "ప్రార్థనలు చేయుటకు" అయియున్నది. పేతురు మాటలు, దేవునితో మనకు గల సంబంధం ఒక గంభీరమైన విషయమై యున్నదని గుర్తుచేస్తున్న పలుకులై యున్నవి.[5] అవసరం వచ్చినప్పుడు అది తీర్చబడాలని, లేదా ఆపద ఎదురైనప్పుడు దాని నుంచి తప్పించాలని మాత్రమే మనము దేవుని ఆశ్రయించడం, అది కేవలం మతపరమైన మనుగడయే అవుతుంది. మనము దేవుని ఆరాధించునప్పుడు, ఆయనకు స్తుతిస్తోత్రములు చెల్లించునప్పుడు, మరియు ఆయనకు ప్రార్థనలు చేయునప్పుడు ఆయనను సమీపించుటలో, కనీసం, ఆయన మేళ్లను తలపోసికొనుచు ఆయన యెడల గల పూజనీయభావముతో

ఆయనను సమీపించవలెనని పేతురు మాటలు గుర్తుచేయుచున్నవి. ప్రార్థన చేయుటలో ఉద్దేశం మరియు దాని వలన జరుగు పని యొక్క పద్ధతి ప్రకారమైన మననము విషయమై బైబిల్ ఖచ్చితమైన నియమముల నిచ్చుటలేదు. విశేషంగా, ప్రార్థనలు చేసినవారి గూర్చి మరియు వారు చేసిన ప్రార్థనల గూర్చి మనకు తెలియజెప్పుచున్నది. ఇంకా, ప్రార్థనలు ఆలకించి ఆయన ప్రజల విన్నపములకు ప్రత్యుత్తరముల నొసగు దేవునిని మనముందుంచుచున్నది. "వారికీలాగు జరుగును, వారు వేడుకొనక మునుపు నేను ఉత్తరమిచ్చెదను; వారు మనవి చేయుచుండగా, నేను ఆలకించెదను" (యెషయా 65:24).

దేవుని యెదుటకు రావడమనేది ఒక గంభీరమైన విషయమై యున్నది, భక్తిపూర్వకంగా భయపడాల్సిన సమయమది, అంతరంగమును పరిశీలించుకొనాల్సిన తరుణమది. "గంభీరము" అనేది మొట్టమొదటిగా మనస్సుకురాకయే, దేవుని మహిమార్థమై నెలకొల్పబడినవని చెప్పుకొను సభలు, సమావేశములున్నవి. ఇరవైఒకటవ శతబ్దములో, అమెరికా దేశ వినోద పరిశ్రమ, సంఘ సభల్లోనికి ప్రవేశించింది. అనేకుల మనస్సుల్లో, ఆరాధన అంటే, అది ఏదో ఒక రాక్ మ్యూజిక్ మాదిరిగా, ఉద్రిక్తతను మరియు తమాషాను ప్రదర్శించునదిగ ఉండవలెనను తలంపులు చోటుచేసుకొని యున్నవి. ఆరాధన అనేది నిజముగా ఆనందముతో కూడినదై ఉండవలెను, కాని ఆనందము మరియు తమాషా ఒకటే కాదు. పేతురు దేవుని ప్రజలను విన్నవించుకొనుచున్న విషయాలు, నింపాదియైన మనస్సు మరియు స్వస్థబుద్ధిని మనముందుంచుకొని, రాక్ మ్యూజిక్, ఎలక్ట్రిక్ గిటార్, మరియు కొన్ని సభల్లో జరుగుచున్నట్లుగా గట్టిగా చప్పట్లు కొట్టడం, కేకేలువేయడం, నాట్యమాడట ంతో రాజీపడుట కష్టంగా ఉంటున్నది. "మీరు స్వస్థబుద్ధిగలవారై, ప్రార్థనలు చేయుటకు మెలకువగా ఉండుడని" పేతురు చెప్పినప్పుడు, ఏదో ఒక విధంగా మారుమనస్సు, మననము, జ్ఞాపకము, మరియు కృతజ్ఞతతో మనస్సును కదిలించి దానిని కరిగించు ఆరాధన, దేవుని ప్రజల ద్వారా ప్రదర్శింపబడాలని అతడు ఆశిస్తున్న మనోగతికి తగినదై యున్నదని అగుపిస్తుంది.

**వచనము 8.** అప్పుడప్పుడు సందర్భానుసారంగా దుర్గము వలె సంరక్షించుకొనవలెనను మనస్తత్వము కలిగియుండుట సమంజసమైనదే. క్రైస్తవ జీవిత లక్షణం అంతా ఇదే కాదు, కాని ఇది అందులో భాగమై యున్నది. వారి మీదికి ఎవరైనా దౌర్జన్యంగా దాడిచేసినప్పుడు విశ్వాసులు కొన్నిపర్యాయాలు మద్దత్తు కొరకు ఒకరి నొకరు అనుకొని ఒకరికొరకు అండగా ఉన్నామన్నట్టు ఉంటారు. ఈ విధంగా ఒకరికొకరు అండదండలుగా నిలువబడుచు, ఒకరినొకరు ప్రేమించువారి వైపు 8వ వచనంలో పేతురు తన సావధానాన్ని మళ్లిస్తున్నాడు.

క్రీస్తు అనుచరులైనవారు "అపరిమితమైన అదే దుర్వ్యాపారమునందు" (4:4) వారితో కూడ కలిసి పరుగెత్తనందుకు అవిశ్వాసులు ఆశ్చర్యపోతున్నారు. అయితే "సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు సిద్ధముగా నున్న దేవునికి వారుత్తరవాదులై యున్నారని" (4:5) అప్పుడప్పుడు విశ్వాసులు గుర్తుచేసుకుంటూ తమ్మునుతాము బలపర్చుకొనడం సముచితమైన సంగతై యున్నది. చివరకు ప్రబలియుండేది, న్యాయమే. మరొక ప్రక్క, వారి శత్రువుల యెడల దయ మరియు మర్యాద చూపించాలని క్రైస్తవులు ఆశిస్తున్నారు, కాని ఇతరత్రా గమనిస్తే, వారు ప్రభువైన క్రీస్తుతో కూడ విజయీభవులవుతారను నిశ్చయతతో విశ్వాసులు తమ్మును తాము ఆదరించుకొనుచున్నారు. ఆయన ప్రత్యక్షమయినప్పుడు వారు

నిజమైనవారై యున్నారని నిరూపిస్తాడు. తన సన్నిధిలో నుంచి ప్రభువు భక్తిహీనులను తరిమివేస్తాడు. తన విశ్వాసములో పాలుపంచుకొనని వారి యెడల గల క్రైస్తవుని వైఖరి ఎంతో సందిగ్ధార్థమును కలిగియుంటుంది, వాడు తన విశ్వాసములో పాలుపంచుకొనని వారిని సూచించువారి జీవిత విధానం నుంచి వేరుపరచుకొనవలెను, కాని వారు కూడ దేవుని ప్రియమైన సృష్టియై యున్నారని వారు అర్థంచేసుకోవాలని ఆతురపడుతుంటాడు.

విశ్వాసమునకు వెలుపట నున్న వారి యెడల సందిగ్ధార్థముండవచ్చు, కాని తన విశ్వాసములో పాలుపంచుకొను క్రైస్తవుల యెడల కాదు. **ఒకని యెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడని** పేతురు విశ్వాసులను విన్నవించుకుంటున్నాడు. జే. ఎన్. డి. కెల్లి ఈ విధివాచకాన్ని ఇలా అనువదించాడు, "అన్నిటిని మించి, ఒకరి యెడల మరొకరికి గల మీ ప్రేమను బహు బలమైనదానిగా కాపాడుకొనుడి."[6] క్రైస్తవులు సమష్టిగా క్రీస్తు యెడల కలిగియున్న ప్రేమ ఆధారంగా వారు ఒకరి యెడల మరొకరు కలిగియుండు ప్రేమ ఉత్పన్నమవుతుంది. 1:8, 9లో, "మీరాయనను చూడకపోయినను, ఆయనను ప్రేమించుచున్నారని" అపొస్తలుడు చెప్పుతున్నాడు. సరైన సిద్ధాంతము పేతురు పాఠకులకు అత్యావశ్యకమై యుండలేదు.[7] క్రీస్తు ఎవరైయుండెనో, ఆయన వారికి ఏమేమి ఉపకారములు చేసాడో వారెరిగి యుండిరి (2:21-25). ప్రభువు తిరిగి వచ్చునని వారెరిగి యుండిరి, గనుక ఆ దినం వచ్చునంత వరకు వారు ఎలా జీవించాలో కూడ వారెరిగి యుండిరి. ఇదంతయు యథార్థమై యుండగా, క్రీస్తు రాజ్యము వారి మధ్య నెలకొల్పబడుతు ఉందింది. ఒకరి యెడల ఒకరికి ఉండవలసిన ప్రేమను వారు ఎంతెంత మేరకు ప్రదర్శించుకొనుచుండిరో, అంతంత మేరకు వారు క్రీస్తునందలి ఆశీర్వాదములను పంచుకొనుచుండిరి. విశ్వాసులు సంఘజీవులుగా ఒకరి యెడల ఒకరు స్థిరమైన ప్రేమతో జీవించినప్పుడు పరలోకం గూర్చిన పూర్వానుభవము పొందబడుతుంది. "మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురని" యేసు సెలవిచ్చాడు (యోహాను 13:35).

**ప్రేమ అనేక పాపములను కప్పును** అని పేతురు చెప్పుచునాడు. మొత్తంమీద ఈ వాంగ్మూలము యొక్క అర్థం స్పష్టంగా లేదు. దేవుడు మానవాళి యెడల కలిగియుండిన ప్రేమనుబట్టియే ఆయన వారి విమోచనార్థమై క్రీస్తును పంపించాడని పేతురు భావించియుండవచ్చు. తీర్పు దినాన, పాపప్రాయశ్చిత్తార్థమైన క్రీస్తు యొక్క ప్రత్యామ్నాయ మరణము ద్వారా, దేవుడు అనేక పాపములను కప్పును.[8] 4:1లో తాను చేసిన ప్రస్తావన గూర్చిన తదుపరి చర్యగా పేతురు ఇలా చెప్పడం, ఈ మాటల్లోగల మరొక సాధ్యతయై యున్నది. క్రైస్తవుల్లో చాలినంత పాపముండింది; పాపమును విడిచిపెట్టలను ఆశగాని, ఆతురతగాని వారిలో లేదు. గనుక, 4:8 ప్రకారం, క్రీస్తునందు సహోదర సహోదరీలై యుండినవారు ఒకరి యెడల ఒకరు కలిగియుండు ప్రేమ వారు పాపమును పరిత్యజించడానికి అవసరమగు ఆలంబనము నీయవచ్చునని పేతురు భావించియుండునని చెప్పుకొనవచ్చు. ప్రేమ పాపమును కప్పును' అనగా, అది ఒకని జీవితంలోని పాపమును తుడుపుపెట్టునని అర్థం. ప్రేమ మూలమున ఒకడు తన పాపపూరితమైన జీవిత విధానాన్ని మార్చుకొనడానికి అవకాశములు కలవు.[9] ఈ రెండు అనువాదములలోను అర్థమున్నది, అయితే యింకా కొంచెం ఉత్తమమైన అర్థం మరొకటున్నది. వారు క్రీస్తు సంఘములో గల

ఒకరి యెడల ఒకరు ప్రేమను ప్రదర్శించవలెనని అపొస్తలుడు విశ్వాసుల మధ్య అన్యోన్య ప్రేమ అగుపర్చబడవలసిన విధానమును గూర్చిన ఒక వర్ణనగా ఎంచడం భావ్యమవుతుంది. పేతురు పాఠకులు, ఆధునిక క్రైస్తవుల వలె, ఒకరి చర్యలను మరొకరు గమనించుచుండిరి గనుక వారు పరోపకారిత తీర్పుల అవసరములో ఉన్నట్టుగా తమ్మును తాము గుర్తించారనేది సంభావ్యమే.

తోటి క్రైస్తవులతో సన్నిహిత సహచర సంబంధంతో కలిసిమెలసి యుండుట గాక, ఒకడు క్రైస్తవుడై యుండుటకు మరొక మార్గం లేదు. క్రీస్తును సేవించడం స్వతఃస్సిద్ధంగా ఒక సామాజిక అనుభవమై యున్నది. మన ఆంతర్యంలో పీఠం వేసుకొనియున్న క్రీస్తును సూచించునది, ఒకరి యెడల ఒకరము నిలకడైన ప్రేమను ప్రదర్శించడానికి మనము ఇష్టపడుట కంటె మించిన మరొక పరీక్ష లేదు. మానవులు ఒకరితో నొకరు సన్నిహిత సంబంధం కలిగి జీవించునప్పుడు, ఒకరిలో గల చికాకు కలిగించు లక్షణాలను మరొకరు అనివార్యంగా కనుగొంటారు. అలాగైతే, వారు తమ విశ్వాసమును పంచుకొను మరొకరిలో గల చికాకు కలిగించు లక్షణాలతో ఎలా వ్యవహరించాలి? దీనికి పేతురు, "ప్రేమ అనేక పాపములను కప్పునని" సమాధానమిస్తున్నాడు. నిజముగా, సంఘం, సమాధానం, సామరస్యం మరియు సౌహార్దంతో తమ సామూహిక జీవితాన్ని సాగించాల్సివున్నట్లయితే, క్రైస్తవులు ఒకరి యెడల మరొకరు కలిగియున్న ప్రేమ "అనేక పాపములు కప్పవలెను."

క్రైస్తవులందరు కలిసి జీవించునప్పుడు ఎవరో ఒకరు, ఏదో ఒక సందర్భంలో మనస్సాయాసపడని సందర్భాలు ఉండక తప్పవు, ఉండకపోవడం చాలా అరుదు. సభ్యతలేని, సున్నితత్వములేని ప్రవర్తన కనుపర్చబడినట్లయితే, అందుకు క్షమాపణ చెప్పుకోదగిన ఏ కారణం కూడ లేదు; అలా అయినప్పటికిని అతిత్వరగా మనస్సాయాసపడేవారు కొందరుంటారు. మనస్సులోని మాటను బయటపెట్టకుండా ఉండువారికి అనువైన చోటు, యేసు క్రీస్తు సంఘం కాదు. ప్రతి ఒక్క క్రైస్తవ విశ్వాసి, సమయము మరియు సందర్భాన్నిబట్టి, ఒకరి మనస్సును నొప్పించువాడై యుంటాడు లేదా మరొకరి చేత మనస్సు నొప్పింపబడినవాడై యుంటాడు. ఇరువురి మధ్య అడ్డుగోడను నిర్మించకుండా ఉండలేని అనాలోచితమైన మాటలు క్రైస్తవులు ఒకరి యెడల మరొకరు మాటలాడుచుందురు. "మేము అగ్రగణ్యులము, ఇతరులు అల్పులు" అని అంటూ, అనుకుంటూ, తమ ఉన్నత హోదాను నిర్వహించుకొనుచుండు క్రైస్తవులు అటు సమాజానికి, ఇటు సంఘానికి నష్టదాయకమే. వారి అవసరతల గూర్చి ఇతరులు రచ్చ చేయాలని ఆశించువారు ఎవరి పాపములనైనా పట్టించుకొనకుండా ఉండటానికి అవకాశములు మెండుగా కలవు. క్రీస్తు యొక్క సమూహములోని ప్రేమ, "అనేక పాపములను కప్పును" ఎందుకనగా, వారి యెడల ఆయనకుండిన ప్రేమ వారి అనేక పాపములను కప్పివేసిన ప్రభువును క్రైస్తవులు కలిగియున్నారు. ఇతరులలోని బలహీనత, పరిపక్వతచెందిన క్రైస్తవులు ఒకరి యెడల మరొకరు కలిగియుండు ప్రేమను తగ్గించదు. వారు ప్రభువు నుంచి అనుభవించిన అదే క్షమాపణను మరియు ఔదార్యమును, వారు ఇతరుల పొరపాట్ల పట్ల ప్రదర్శిస్తారు.

ప్రభువు తన ప్రజలకిచ్చుచుండిన మార్గనిర్దేశనములోని అధిక శాతం, "ప్రేమ అనేక పాపములను కప్పును" అను మాటలు దుర్వినియోగం చేసికొనబడవచ్చు. కొరింథులోని సంఘం వ్యభిచార సంబంధములో జీవించుచుండిన ఒకనిని, సంబంధిత అధిక్షేపణ

ఏమియు చేయకుండానే సహిస్తున్నదని పౌలు తెలిసికొనినప్పుడు, ప్రేమ అనేక పాపములను కప్పును గనుక వారు ఈ విషయాన్ని పట్టించుకొనకుండా ఉండవచ్చునను ఉపదేశమును వారికి చెప్పలేదు (1 కొరింథీయులకు 5). పాపములో పడియుండు సహోదరుడు లేదా సహోదరి వారి పాపము విషయంలో తప్పనిసరిగా మారుమనస్సు నొందవలసినదేనని వారిని హెచ్చరించవలెనని కొన్ని పర్యాయాలు ఈ ప్రేమ కోరుచుండును. ఈ ప్రేమనుబట్టియే కొన్నిసార్లు గద్దించాల్సివుంటుంది. అలాంటప్పుడు వివేకియైన సహోదరుడు లేదా సహోదరి ఇట్టి గద్దింపును హృదయానికి హత్తుకుంటారు. పేతురు చెప్పుచున్న ఉపదేశము పాపము చేయడానికి ఒక అధికార పత్రమైయున్నదని ఎన్నడును పరిగణింపబడకూడదు.

**వచనము 9.** ప్రాచీన మధ్యధరా ప్రపంచంలో, అతిథ్యము మహోన్నతమైన సద్గుణంగా విలువకట్టబడింది. ఈ విషయం క్రొత్త నిబంధనలో పదే పదే అగుపిస్తుంది. ధన్యులైనవారి గూర్చి, యేసు ఇలా సెలవిచ్చాడు, "నేను పరదేశినై యుంటిని, మీరు నన్ను చేర్చుకొంటిరి" (మత్తయి 25:35). పరిసయ్యుడైన సీమోను సరైన ఆతిథ్యమియ్యనందున ప్రభువు అతనిని గట్టిగా మందలించాడు (లూకా 7:44-47). మధ్యరాత్రి వేళ తన అవసరమును తీర్చుమని తన స్నేహితుని ఇంటికి వెళ్లిన ఒకని గూర్చిన ఉపమానము చెప్పాడు (లూకా 11:5-8). వారు ఆతిథ్యమును అభ్యసించడం ఆశీర్వాదకరమంటూ పౌలు రోమా పట్టణంలోని విశ్వాసులను మందలించాడు (రోమీయులకు 12:13). హెబ్రీ పత్రిక రచయిత, "ఆతిథ్యము చేయ మరవకుడి, దానివలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిథ్యము చేసిరి" అని రాస్తున్నాడు (హెబ్రీయులకు 13:2). యోహాను వ్రాసిన మూడవ పత్రిక అంతా కూడ ఆతిథ్యమిచ్చుట గూర్చినదై యున్నది. ఈ మాటలన్నిటికి పేతురు తన మాటలను తోడు చేస్తున్నాడు, **ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి**. అపొస్తలుని మనస్సులో ఉండిన "ఒకనికి ఒకడు" అను మాటలు ప్రత్యేకించి ఇతర విశ్వాసులై యుండిరి, కాని ఆతిథ్యము అందరి యెడల ప్రదర్శింపబడాల్సిన అంశమై యుండింది.

విశ్వాసులు, వారి కుటుంబాల్లో ఒకరి యెడల మరొకరి చూపించుకొనాల్సిన సాధారణ క్రైస్తవ దయ అపొస్తలుని మనస్సులో ఉండియుంటుంది. తన పాఠకులు తమలో తాము ప్రదర్శించాల్సిన పరస్పర సామాజిక సహకారమును బహుశా ఆయన ప్రోత్సాహించుచుండవచ్చు. ఏది ఏమైనా, వారి ఆతిథ్యము కేవలము పరస్పర సామాజిక సహకారములను మించినదై యుండాల్సిన సమయములు మరియు సందర్భములుండినవి. ఆ యా ప్రాంతాల్లో విశ్వాసులకు ఉపదేశిస్తూ, సంఘములను ప్రోత్సాహిస్తూ సంచరించుచుండిన ఉపదేశకులు మరియు ప్రవక్తలుండిరి. ఇలాంటి ఉపదేశకులలో దేమేత్రి ఒకడు (3 యోహాను 12 వచనం). పౌలు మరియు అతని సహచరులు వీరిలో ఉండిరి. వీరు సేవచేయుచుండిన సంఘముల తోడ్పాటు మరియు ప్రోత్సాహము వీరికి అవసరమై యుండినవి. అబద్ధ ప్రవక్తలు (1 యోహాను 4:1) మరియు అబద్ధ బోధకులు (2 పేతురు 2:1) కూడ ఉండిరి. ఇటువంటి వారికి ఆతిథ్యమిచ్చుట యనగా వారి దుష్క్రియలలో పాల్గొనుటయై యుండింది (2 యోహాను 11).

ఆతిథ్యమిచ్చుట సంపన్నులైన పాశ్చాత్య సంస్కృతి కంటె పేతురు సంబోధిస్తున్న పేదవారికి బహు కష్టమైన విషయంగా ఉండింది. సంపన్నులైనవారు చౌక అయిన బహుమతులను పారవేసినట్టుగా కుమ్మరించడం కంటె, పేద విధవరాలు తాను కలిగియుండిన

జీవనమంతటిలోని రెండు కానులను (మార్కు 12:41–44) కానుకగా సమర్పించుకోడానికి ఆమెను ఎంత కష్టంగా ఉండిందో, అటువలెనే సమృద్ధియైన వనరులు కలిగియుండిన సంపన్నులైనవారు చూపించగలిగిన దాని కంటె పేదవారై యుండిన పేతురు పాఠకులకు అది కష్టంగా ఉండింది. ఏదియేమైనా, అయిష్టంగా ఆతిథ్యమియ్యడం, అతిథ్యం అసలే ఇవ్వబడలేదనుదానితో సమానమై యుండింది. అందుకే తన పాఠకులు **సణుగుకొనకుండ** ఆతిథ్యమియ్యవలెనని పేతురు తన పాఠకులను ప్రోత్సాహిస్తున్నాడు. క్రైస్తవులు ఒకరి కొకరు ఇవ్వడము, అది దేవునికి ఇచ్చినట్టే. సణుగుడుతో కూడిన అయిష్టముతో ఇవ్వబడు మన కానుకలను, బహుమతులను దేవుడు అంగీకరించడు. ఉచితముగా, స్వేచ్ఛగా, సంతోషముతో, ఉత్సాహముతో ఇవ్వడమను కృపావరము సంపన్నుల కొరకే కేటాయించబడలేదు. పేదవారు సహితం ఇలాంటి మనస్సుతో ఇవ్వవచ్చు (2 కొరింథీయులకు 8:1, 2).

**వచనము 10.** పౌలు వలెనే (రోమీయులకు 12:6–8; 1 కొరింథీయులకు 12:7–11; ఎఫెసీయులకు 4:11), వారు దేవుని నుంచి పొందిన నానా విధములైన వరముల గూర్చి పేతురు విశ్వాసులకు గుర్తుచేయాడానికి ఒక అవకాశం లభించింది. ఒకడు పొందిన **ఏ ప్రత్యేకమైన వరమునైనను** అది అతనికి *కృపావరమై* యున్నదని అపొస్తలుడు పిలుస్తున్నాడు. పరిశుద్ధాత్మ చేత అనుగ్రహింపబడినవని ఆరోపింపబడిన వరములను నిర్దిష్టంగా పేర్కొనడానికి, ఇదే పదమును పౌలు 1 కొరింథీయులకు 12:4, 9లో ప్రయోగించాడు. వారు రోగులను స్వస్థపరచుటకు, నానా విధములైన అద్భుతకార్యములు చేయుటకు, సాధారణ సాధనముల ద్వారా నేర్చుకొనబడని అన్యభాషలు మాటలాడుటకు క్రైస్తవులకు వరములియ్యబడినవి. పౌలు వలె గాక, పేతురు పరిశుద్ధాత్మ గూర్చి పేర్కొనడం లేదు. రోమీయులకు 12:6లో పౌలు ఇదే పదమును పరిశుద్ధాత్మను పేర్కొనకుండానే ప్రయోగిస్తున్నాడు. రోమీయులకు 12:6–8లోని కొన్ని వరములు లోకాతీతమైనవై యున్నట్టు అగుపిస్తాయి, ఉదాహరణ ప్రవచన వరము, మిగిలినవి సహజంగా ప్రదానం చేయబడిన వరములై యున్నవి, ఉదహరణ పరిచర్య చేయుట, బోధించుట. మనముందున్న వాక్యభాగంలో, ఒకడు కలిగియున్న వరము సాధారణమైన స్వాభావిక ప్రదానమై యున్నట్టుగా అగుపిస్తుంది, ఉపహరణ ఈ సందర్భంలో భాషల్లో మాటలాడుట లేక పరిచర్య చేయుట. **ఒక్కొక్కడు పొందిన కొలది** అను మాటలతో, ఆయన పేర్కొనుచున్న రెండు వరములు, తన పాఠకులు కలిగియుండిన నానా విధయులైన వరములకు ప్రతినిధులై యుండినవని అపొస్తలుడు సూచిస్తున్నాడు.

పేతురు లేదా పౌలు స్వాభావికమైన మరియు పరిశుద్ధాత్మ చేత అనుగ్రహింపబడిన లోకాతీతమైన వరములకు మధ్య గల ప్రత్యేకతను సులభంగా వివేచింపగలిగిరనేది అసంభావ్యము. అనుగ్రహింపబడిన వరములను ఉపయోగించుటకు ఒకనికి గల బాధ్యత గూర్చి నిశ్చయంగా ప్రత్యేకత ఏమి లేదు. ఒకడు ఏ వరము కలిగియున్నప్పటికిని, అది దేవుని చేత అనుగ్రహింపబడింది గనుక అది సహజంగానే దేవుని మహిమార్థమై ఉపయోగింపబడవలెను. వాటిని దేవుని మహిమ కొరకు వాడుకొనుట అనగా, **ఒకనికొకడు ఉపచారము చేయుటలో** వాడుకొనబడవలెనని పేతురు చెప్పుచున్నాడు. "ఒక్కొక్కడు కృపావరము పొందిన కొలది," వాడు దానిని సద్వినియోగం చేసికొనవలెను. యేసు బోధించినట్లే – వాడు ఉచితముగా పొందెను గనుక వాడు ఉచితముగా ఇవ్వవలసి యున్నది

(మత్తయి 10:8).

స్వాభావికమైన వరములు క్రైస్తవులకు దేవుని చేత అప్పగింపబడినవి గనుక, వారు **మంచి గృహనిర్వాహకులైయుండి** వాటిని ఉపయోగించుకొనవలెనని పేతురు చెప్పుచున్నాడు. యేసు లూకా 16:1–9లో, గొప్ప బాధ్యత అప్పగింపబడిన "నిర్వాహకుడు" (NASB) ఉండిన ధనవంతుని గూర్చిన ఉపమానము చెప్పాడు. లూకా వ్రాసిన సువార్తలో, "గృహనిర్వాహకుడు" అని అనువదింపబడిన గ్రీకు పదము *oikonomos*, "గృహనిర్వాహకుడు"గా అనువదింపబడి, పేతురు వ్రాసిన మొదటి పత్రికలో ప్రయోగింపబడుతున్న అదే పదమై యున్నది. గృహనిర్వాహకుడు (సామాన్యంగా ఒక దాసుడు) అనగా, ఒక సంపన్నుని సొత్తును నిర్వహించు బాధ్యత అప్పజెప్పబడినవాడై యుండెను. గృహనిర్వాహకుడు, నిర్వహించు బాధ్యతగలవాడై యుండెను, కాని ఈ పదములో జవాబుదారీతనము గూర్చిన ధ్వనింపు కూడ కలదు. తన పాఠకులు "మంచి గృహనిర్వాహకులై యుండవలెనని" పేతురు ఆశిస్తున్నాడు. వారి శ్రద్ధకు అప్పగింపబడిన విషయాల యెడల వారు చాలినంత బాధ్యతతో మెలగవలెనని కోరుతున్నాడు. దేవుడు క్రైస్తవులకు స్వాభావికమైన దానములను వారివైయుండిన విశ్వాస నిక్షేపంగా అప్పజెప్పాడు. దేవుడు వారికిచ్చిన వరములను ఉపయోగించుట గూర్చి వారు దేవునికి లెక్కఒప్పజెప్పవలసిన బాధ్యతగలవారై యుండిరి. గనుక వారు దేవుడనుగ్రహించిన కృపావరములను వివేకంతో వాడుకొనవలసినదని అపొస్తలుడు తన పాఠకులను మందలించాడు.

క్రైస్తవుల సామూహికమైన స్వాభావిక ప్రదానములను పేతురు, **దేవుని నానావిధమైన కృప** అని పిలువడం ఆసక్తికరమైన అంశంగా ఉంటున్నది. "కృప" అనేది, విభిన్నమైన విధానములలో దేవుడు మానవాళికి అనగ్రహించు తన మంచి వరములను తెలియజేయు అనేక చిన్న చిన్న పదాలతో నిండియున్న పెద్ద పదమై యున్నది. పౌలుకైతే, కృప, రక్షణ పొందు మార్గమై యుండింది (ఎఫెసీయులకు 2:8). యేసు క్రీస్తు ప్రత్యక్షత, దేవుని కృప పొందబడు అంతిమ అనుభవమని పేతురు చెప్పుచున్నాడు (1:13). ప్రభువు తిరిగి వచ్చు పర్యంతము, దేవుడు తన ప్రజలపై తన అనుగ్రహమును కుమ్మరించడానికి ఉపయోగించునట్లు, ఆయన కృప విస్తారంగా బారులు తీరిన ఆశీర్వాదములుగా అనుభవింపబడుతూ ఉంటుంది. ఒకరు దేవుని వాక్యము చెప్పునప్పుడు లేదా తన పొరుగువాని సేవించునప్పుడు, వాడు దేవుని కృపావరములను అనుభవిస్తూ, బాధ్యతా సహితంగా వాటిని సద్వినియోగము చేసికొనుచుండును. సంఘమను శరీరములోని ఇతర సభ్యుల చేత ఆనందంగా అనుభవింపబడు వరముల గూర్చిన సాదృశ్యమును పేతురు ఇచ్చుట అభివృద్ధి చేయనప్పటికిని, ఆ భావం ఆయన మాటల్లో ఉన్నదని భావింపబడుతుంది. వరములు నానా విధములైనవై యున్నవి. ఏ క్రైస్తవుడైనను మరొకరికి గల వరమును గూర్చి వ్యసనముతో అసూయపడ కూడదు, సరికదా అదే సమయంలో తన సొంత వరమును తృణీకరించకూడదు.

**వచనము 11. ఒకడు బోధించిన యెడల** అని పేతురు రాసినప్పుడు, బోధించడానికి దేవుని కుటుంబములో ఒక ప్రత్యేకమైన పరిచర్య ఉన్నదని ఆయన భావించాడు. బోధించగల సామర్థ్యము అనేకులు కలిగియున్నారు, కాని ఇట్టి బోధతో ప్రతి ఒక్కరు సంఘమునకు సరైన విధంగా పరిచర్య చేయలేకపోతున్నారు (యాకోబు 3:1 చూడుము). దీనికి ముందటి

వచనంలో, క్రైస్తవులకు అనుగ్రహింపబడు వరములు నానా విధములైనవై యున్నవని అపొస్తలుడు స్పష్టం చేసాడు. బోధించడానికి ఒకనికి స్వాభావికమైన వరమున్నట్లయితే, వాడు దానిని సద్వినియోగము చేసికొనవలెను. 'బోధించుట' అని చెప్పడంలో, దేవుని వాక్యమును బహిరంగముగా ప్రకటించుటయను తలంపు పేతురు మనస్సులో ఉండియుండును. సంఘము సమావేశమైనప్పుడు వారికి తెలియజెప్పబడుచుండిన చాటింపు కూడ ఆయన మనస్సులో ఉండియుండును. బోధించడానికి సాహసించువారు, **దైవోక్తులను బోధించునట్టు బోధింపవలసిన** బాధ్యత వారికున్నదని అర్థంచేసుకోవాలని అపొస్తలుడు ఆశించాడు.

"దైవోక్తులు" అని అనువదింపబడిన పదము (*logia*) సర్వసాధారణంగా దేవుని నోట నుంచి వచ్చిన మాటలను సూచిస్తుంది. అపొస్తలుల కార్యములు 7:38 మరియు రోమీయులకు 3:2లో, పాత నిబంధనకు సంబంధించిన పదము ప్రయోగింపబడింది. బోధకులు సంఘమునకు బోధించు మాటలు, సహజంగానే, బైబిల్‌లోని మాటలకుగల అధికారము మరియు శక్తికి సమానమైనవి కావు. ఏదియేమైనా, క్రైస్తవ ఉపదేశకులు మరియు సువార్తికులు మాటలాడు మాటలు దేవుని ప్రత్యక్షత ద్వారా ఎంత మేరకు పొందబడునో అంత మేరకు అవి ప్రత్యక్షతా లక్షణములలో పాలుపంపులుగలవై యుండును. గనుక వారి బాధ్యత ఎంతో గంభీరమైనదై యున్నదని క్రైస్తవ బోధకులు గుర్తించాలని పేతురు వారిని విన్నవించుకొనుచుండెను. కాబట్టి వారు బోధించునప్పుడు, వారి నోటి మాటలు సంఘమును అపొస్తలత్వ సందేశమును అనుసరిస్తూ నిర్మించునవై యుండునట్లు వారు బహు జాగ్రత్తపరులై యుండాలని ఆయన కోరుచుండెను.

సంఘమును శరీరమును బలపర్చు నిమిత్తమై క్రైస్తవులు ప్రయోగించు నానా విధములైన వరముల జాబితాల్లో, పేతురు పేర్కొన్న వాటి కంటె పౌలు ఇచ్చినవి ఎక్కువ విశదంగా ఉన్నాయి. పేతురు రెండు పెద్ద శీర్షికల క్రింద పేర్కొన్నాడు – బోధించుట మరియు పరిచర్య చేయుట. ఏదియేమైనా, ఈ శీర్షికల క్రింద, ఈ వరములు ప్రదర్శింపబడగల నిర్దిష్టమైన అనేక విధానాలు పేర్కొనబడవచ్చు. బోధించుట, అది బహిరంగముగా లేదా ఏకాంతముగా చేయబడు ఉపదేశము, బోధ, ప్రోత్సాహము, ప్రార్థన, మరియు బహుశా పాటలు పాడుట యై యుండవచ్చు. పరిచర్య చేయడం, బోధించుట కంటె ఎక్కువ ఆస్కారములుగల విషయమై యున్నది. **ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెనని** అపొస్తలుడు రాస్తున్నాడు. పరిచర్యను, పౌలు, ఇచ్చుట మరియు కనికరము కనుపర్చుట వంటి విషయాలుగా విడదీసాడు (రోమీయులకు 12:8), కాని పరిచారము చేయుటలో ఒకడు క్రీస్తును పోలి చేయుచుండు నానా విధములైన అనేక పనులు ఇమిడి ఉంటాయి. యేసు మత్తయి 25:31–46లో గొప్ప తీర్పు సన్నివేశము గూర్చి చెప్పుచుండినప్పుడు, ఆకలిగొన్నవారికి అన్నంపెట్టినవారు, రోగులను సందర్శించినవారు, దిగంబరులకు వస్త్రములు ఇచ్చినవారి గూర్చి ఆయన ప్రస్తావించాడు. పరిచారము చేయుట, ఇల్లును ఊడ్వడము వంటి లౌకికమైన విషయమై యుండవచ్చు లేదా హతసాక్షిగా మరణించుట వంటి విపరీతంగా విశేషమైన విషయమై యుండవచ్చు.

ఒకడు ఏంచేసిన, బోధించినా లేక పరిచర్య చేసినా, వాని పరిచర్యకు గల మూలమును వాడు దేవుడు కృపాసహితంగా అనుగ్రహించిన దానిలో కనుగొంటాడు. వాని బోధ, దేవుని సందేశానుసారమైనదై యుంటుంది; వాని పరిచర్య, "దేవుడు అనుగ్రహించు

సామమర్థ్యమునొందినవాడై" యుంటుంది. దేవుడు తన ప్రజలకు ఆజ్ఞాపించుట మాత్రమేగాక, ఆయన వారికి అధికారమిచ్చును. దేవుడు వారికి బలము ననుగ్రహించును. మరొక చోట, పౌలు ఇలా రాస్తున్నాడు, "ప్రతి విషయములోని అన్ని కార్యములలోను కడుపు నిండియుండుటకును ఆకలిగొనియుండుటకును, సమృద్ధి కలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చుకొని యున్నాను. నన్ను బలపర్చువానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీయులకు 4:12, 13). విశ్వాసి ఆనందంగా అనుభవించుచుండు వరములు తన సొంత మహిమ కొరకు అనుగ్రహింపబడలేదు. ఒకడు "దేవోక్తులను" పలుకుతూ, "దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది" పరిచర్యచేయునప్పుడు, **ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసు క్రీస్తు ద్వారా మహిమపరచబడవలెను**. కుమారుని ద్వారానే తప్ప, దేవునికి ఇవ్వబడవలసిన ఏ స్తుతియైనను, మహిమయైనను ఉండదు. "నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని యేసు చెప్పాడు (యోహాను 14:6; అపొస్తలుల కార్యములు 4:12 చూడుము).

పేతురు ఈ భాగములోని తన రచనను ఒక స్తుతిగీతముతో ముగించుచున్నాడు. ఇది అసాధారణమైన విషయం, కాని ఇటువంటి స్తుతి గీతమును ఒక పత్రిక మధ్యలో కనుగొనడం ఇంతవరకూ జరుగని విషయం కాదు. స్తుతిగీతములు చిన్నగా ఉంటాయి, అవి లాంఛనయుక్తంగా దేవునికి అర్పింపబడు స్తోత్రము గూర్చిన వ్యక్తీకరణములై యున్నవి. తరచుగా అవి అపరిణతమైన అప్రయత్నసిద్ధంగా క్షణంలో కలిగే వశీకరణములో నుంచి పెల్లుబికివచ్చు శక్తిగా తలెత్తుచున్నట్టు అగుపిస్తాయి. అవి చెప్పుకోదగినంత వైవిధ్యంలో ఉన్నప్పటికిని, దేవుని మహిమ, శక్తి మరియు సద్గుణముపై దృష్టిని కేంద్రీకరించు లక్షణాన్ని అవి పంచుకుంటాయి. ఇవి కీర్తనల గ్రంథంలో సామాన్యమైనవిగా అగుపిస్తాయి, కాని అవి బైబిలంతటిలోను ఉన్నాయి. స్తుతిగీతములు ప్రత్యేకించి ఒక ఉత్తరమును ముగించునప్పుడు సముచితమైనవై ఉంటాయి, రచయిత తన ఉత్తరమును ముగిస్తున్నాడని స్పష్టంగా తెలియజేస్తాయి (రోమీయులకు 16:25–27; ఫిలిప్పీయులకు 4:20; 1 తిమోతి 6:15, 16; 1 పేతురు 5:11; 2 పేతురు 3:18; యూదా 24, 25). ఏదియేమైనా, కొన్ని పర్యాయాలు ఈ స్తుతి రచయిత తన ఉత్తరమును ముగించక మునుపే అతని అంతరంగంలో ఉప్పొంగుతుంది (రోమీయులకు 11:36; ఎఫెసీయులకు 3:20, 21). పేతురు తన పత్రికలో ఒక స్తుతిగీతమును చేర్చడమనేది ఆశింపబడని విషయమై యున్నది, కాని అది ఇంతకు మునుపు జరుగని విషయమేమీ కాదు. ఏది ఏమైనా, ఈ స్తుతి గీతమును ఆయన ఉంచుతున్న ఈ నిర్దిష్ట సందర్భము పేతురు రాస్తున్న మొదటి పత్రిక గూర్చి మరొక ప్రశ్న లేవదీయబడుటకు తావిస్తుంది.

మనము *ఉపోద్ఘాతములో* గమనించిన విధంగా, పేతురు రాసిన మొదటి పత్రిక అపొస్తలుని చేత రాయబడుచుండిన ఒక ఉత్తరముగా గాక భిన్నమైనదానిగా మొదలయ్యిందని నమ్మేవారున్నారు. ఇది ఒక పత్రికయై యుండక మునుపు, బాప్తిస్మము పొందగోరినవారికి లేదా కొంత కాలం క్రితమే బాప్తిస్మము పొందినవారికి బోధన సంబంధమైన కైపొత్తమై యుండిందని కొందరు అభిప్రాయపడుచుందురు. రెండవ శతాబ్దమునాటి సంఘము బాప్తిస్మమునకు సంబంధించిన కైపొత్తమును ఒక పత్రిక రూపంలో అనుకూలపర్చుకొన్నదనేది వాదనయై యున్నది. దీనిని అనేకులు చదువునట్లు ప్రోత్సాహించడానికి వారు పేతురు

పేరు పెట్టారు. ఇదే అభిప్రాయము కలిగియుండినవారిలో కొందరు 1 పేతురు 4:12-5:14, బాప్తిస్మమునకు సంబంధించిన క్రైపొత్తమునకు అనుబంధంగా అటుతరువాతి కాలములో కలుపబడిన యథార్థమైన ఉత్తరమైయున్నదని వాదించారు. విషయం ఇదైయున్నట్లయితే, పేతురు రాసిన మొదటి పత్రిక అని మనము పిలుచుకునే ఈ పత్రిక రెండు వెవ్వేరు ఉత్తరములుగా వ్రాయబడి యుండును, ఉత్తరముగా రూపము దిద్దుకొన్న మొదటిది (1:3-4:11) బాప్తిస్మము పొందగోరుచుండిన వారికి అనువైన బోధన సంబంధమైన క్రైపొత్తంగాను, రెండవది యథార్థమైన ఉత్తరంగాను (4:12-5:14) చేసుకొనబడింది. ఇలాంటి తర్కవాదన వలన పేతురు పత్రికలోని ఏ భాగమైనను పేతురు చేత స్వయంగా రచింపబడిందని సాధికారపూర్వకంగా చెప్పడానికి ధైర్యమునియ్యదు.

ఈ సిద్ధాంతమును నిరాకరించడానికి హేతుబద్ధమైన కారణాలున్నాయి (ఈ పుస్తకమునకు ప్రారంభంలో ఉన్న ఉపోద్ఘాతమును చూడుము). అట్లయినను, ఈ సందర్భంలో మనముందున్న స్తుతిగీతము పత్రిక యొక్క ఐక్యతకు సంబంధించిన ప్రశ్నలను లేవదీస్తుంది. ఇంకా, క్రైస్తవుల హింసల గూర్చిన ప్రశ్నను పేతురు 4:12లో పునరుద్ధరింపబడిన ఉత్సాహంతో చేపట్టాడనేది స్పష్టంగా తెలుస్తుంది. పత్రిక యొక్క ఈ విశేషాంశములను వివరించడానికి రెండు వెవ్వేరు దస్తావేజులను ప్రతిపాదించడం అరుదుగా అవసరమైయున్నది. తన ప్రోత్సాహమును రూపుదిద్దుచుండిన దానికి మధ్యలో, ఒక స్తుతిగీతము రూపంలో తన స్తుతులను అర్పించడానికి పేతురు కొంత సేపు ఆగిపోయియుండవచ్చు. ఆ మీదట కొన్ని గంటలు లేదా కొన్ని దినముల తరువాత తన ఉత్తరమును కొనసాగిస్తూ తన పాఠకుల శ్రమల విషయంపై మరొక పర్యాయం ఎక్కువ సావధానమును కేంద్రీకరించి యుండవచ్చు. ఇటువంటి ప్రక్రియ కచ్చితంగా ఊహలకందనిదేమీ కాదు.

4:11 మరియు 4:12నకు మధ్యలో, పేతురు రాసిన మొదటి పత్రిక రెండు వెవ్వేరు దస్తావేజులుగా ఉండిందనే సమగ్రమైన ముగింపునకు పాల్పడకుండానే దాని ధోరణిలో అర్ధాంతరమైన మార్పు కనబడుతుందని మనము అంగీకరించవచ్చు. ఆ సమయంలో అపొస్తలుడు తన పత్రికను ముగించాలనే తాత్పర్యంతో స్తుతిగీతమును రచించియుండవచ్చు. అందుబాటులో నుండు తరువాతి వార్తాహరునితో పంపించవచ్చునని ఉద్దేశించి, తన ఉత్తరమును ప్రక్కనబెట్టి యుండవచ్చు. ఈ లోగా కొద్ది దినములు, బహుశా కొన్ని వారములు గతించిపోయి యుండవచ్చు. ఈ మధ్యకాలంలో, తన పత్రికను పంపించడానికి తరుణము లభించక మునుపు, తన పాఠకులు ఎదుర్కొనుచుండిన పోరాటముల పరిస్థితి గూర్చి పేతురుకు అదనపు సమాచారము అందియుండవచ్చు. ఒకటి విడిచి మరొకటి, రోమా పట్టణంలో ఉండిన క్రైస్తవుల సందిగ్ధమైన పరిస్థితులు మరింత ఘోరమైనవిగా మారియుండవచ్చు. నీరో చక్రవర్తి క్రైస్తవులను ఎంతగానో ద్వేషిస్తున్నాడని తెలియజెప్పుచుండిన సంకేతాలు, లేదా బహుశా పౌలు ఉరితీయబడుట, తన పాఠకులు ఎదుర్కొనుచుండిన హింసలు అంతకంతకు ఘోరాతిఘోరంగా మారునని పేతురు నమ్మడానికి కారణములై యుండవచ్చును. గనుక అపొస్తలుడు తనకందిన నూతన సమాచారమునకు లేదా పరిణామములకు ప్రతిస్పందనగా 4:12-5:14ను అటుతరువాత చేర్చియున్నట్లయితే, తరువాతి వచనాల్లో పేతురు వ్యక్తంచేస్తున్న అత్యావశ్యకతకు కారణమైయుండునని ఆంద్రూ ఎఫ్. వాల్స్ సూచిస్తున్నాడు.[10]

**ఒక విషయం యొక్క అర్థం, మన దృష్టికోణం ప్రకారం మారుతుంది (4:7–11)**

ఒక రోజున స్థానిక ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచుండిన పంతులమ్మ తన పని ముగించుకొని ఇంటికి వెళ్లుచుండెను. ఆమెతో తన ఐదేళ్ల కూతురు కూడ ఉండింది. ప్రక్క వీధిలో నుంచి వచ్చిన ఒక మోటారు వాహనం, అత్యంత వేగంగా వెళ్తూ, 'ఆగుము' అని చూపించుచుండిన సంకేతమును దాటి వెళ్లి ఆమెను గుద్దేసింది. ఆమె అక్కడికక్కడే ప్రాణాలుకోల్పోయింది. ఐదేళ్ల అమ్మాయి అత్యంత అపాయకరమైన స్థితిలో వైద్యశాలకు కొంచుబోబడింది. ఆ మోటారు వాహనాన్ని పద్దెనిమిదేళ్ల ప్రాయమున్న యౌవనుడు తోలుచుండెను. అతనితో కూడ వాహనంలో యింకా నలుగురు యౌవనులుండిరి. వాహనంలో కావలసినంత మద్యం ఉండిందని పోలీసువారు కనుగొన్నారు.

ఇటువంటి సంఘటనల గూర్చి మనము చదివినప్పుడు మన ఆలోచనలు, అనుభూతులు పరిపరివిధాల్లో పరుగెడుతుంటాయి – విచారం, రోషంతో కూడిన ఆగ్రహం, గందరగోళం, నిస్సహాయత, కోపం మొదలగునవి వక్తపరుస్తాము. అమాయకురాలి బుద్ధిబాహ్యమైన మరణానికిని, ఒక చిన్న బిడ్డ తల్లిలేనిదానిగా అవుటకును కారణమైనవారిని చట్టం బహు కఠినంగా శిక్షించాలని మనము ఆశిస్తాము. వారిని జీవితకాల ఖైదీలుగా చేసినా మంచిదే అని భావిస్తాము.

పై సంఘటన జరిగి కొన్ని గంటలైనా గడువక మునుపే, నగరంలో ఎక్కడో ఒక చోట మరొక సన్నివేశం చోటుచేసుకున్నది. తల్లి, తండ్రి ఇంటి లోపల ఉన్నారు, ఎవరో తలుపు తట్టారు – యింకెవరు? – పోలీసువారే. విషయమేమంటే, వారి కుమారుడు లేక కుమార్తె 'ఆగుము' అను సంకేతాన్ని దాటి వెళ్లిపోయారు. దాని పర్యవసానం – విషాదాంతం. మద్యం సేవించబడిన విషయం కూడ బయటికి వచ్చింది. యౌవనురాలైన ఒక తల్లి తన ప్రాణాలు కోల్పోయింది.

ఒకరు కలిగియుండు దృష్టికోణాన్నిబట్టి ఈ ప్రమాదం భిన్నంగా దృష్టింపబడుతుంది. ఈ ముగ్గురు పై సంఘటనను ఏ యే కోణాల్లో దృష్టించారో గమనించండి: (1) తన భార్య మరియు చిన్న బిడ్డ రాక కోసం భర్త ఇంటి యొద్ద వేచియున్నాడు, (2) పద్దెనిమిదేళ్ల తమ కుమారునికి మోటారు వాహనము యొక్క తాళపుచెవులు ఇచ్చిన తలిదండ్రులు, మరియు (3) నేను, ప్రమాదం గూర్చిన వివరాలను జిజ్ఞాసతో ఉదయాన్నే చేతికందిన వార్తాపత్రికలో చదువుతూ, 'నమ్మశక్యం కాకుండా ఉన్నదే' అంటూ తల ఆడిస్తున్న పరదేశిని. జరిగిన సంఘటన ఒకటే, కాని ఈ సంఘటనతో ఉండు సంబంధమునుబట్టి ఒక్కొక్కరి దృష్టికోణం ఒక్కొక్క విధంగా ఉంటుంది.

1 పేతురు 4:7–11లో, అపొస్తలుని సందేశం మన దృష్టికోణాన్ని గూర్చినదై యున్నది. పేతురు తొలి పాఠకులు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. వారు క్రీస్తును ప్రభువుగా అంగీకరించిన తరువాత, వారి పూర్వపు స్నేహితులు మరియు పొరుగువారు వారి జీవితాలను దుర్భరం గావించారు. వారి స్నేహితులు వారిని అర్థంచేసుకోలేదు. మొదటిగా, వారు రోషంతో కూడిన ఆగ్రహంగలవారై యుండిరి, ఆ తరువాత వారు పాలస్తీన నుండి వచ్చిన యూదులు పరిచయం చేసిన ఈ క్రొత్త దేవుణ్ణి హేళన చేసారు. క్రైస్తవుల జీవితాలను

దుర్భరం గావించారు. వారు తెలిసికొని యుండినదంతా నిజమే అని పేతురు చెప్పుచున్నాడు: "అపరిమితమైన ఆ దుర్వ్యాపారమునందు తమతో కూడ మీరు పరుగెత్తకపోయినందుకు వారు ఆశ్చర్యపడుచు వారుమిమ్మును దూషించుచున్నారు" (1 పేతురు 4:4).

వారు తమ బాధను మరియు తృణీకారమును దృష్టిలో ఉంచుకోవాలని పేతురు తన పాఠకులను విన్నవించుకొనుచున్నాడు. క్రైస్తవులు సంఘటనలను పరదేశుల వలె దృష్టిస్తుంటారు. క్రైస్తవులకు ఈ లోకంలోని చింతలు మరియు ఆందోళనలు ఇతరులకు వలె గాక భిన్నంగా అగుపిస్తాయి. లోకమును ప్రేమించువారు ఈ యుగమునకు చెందినవారై యున్నారు; క్రైస్తవులు కేవలం ఈ లోకము గుండా పయనిస్తున్న యాత్రికులై యున్నారు. మిగతా మానవాళికి తెలియని విషయాలు వారికి తెలియును.

(1) *"అన్నిటి అంతము సమీపమై యున్నది" గనుక క్రైస్తవ దృష్టికోణం భిన్నంగా ఉఉంటుంది* (1 పేతురు 4:7). అపొస్తలుడు, "ఇప్పుడు గాని లేదా ఎప్పుడో ఒకప్పుడు, ఎప్పుడో మనకు తెలియదు, కాని ప్రభువు తిరిగి వచ్చును. ఆయన రాకడ మరీ అంత అత్యవసరమైనదేమీ కాదు. గనుక మనము ఈ విషయాన్ని మన మనస్సుల్లో నుంచి తీసివేసుకొని, మన పనులను మనము ఎప్పటివలెనే చేసుకుంటూ ఉందామని" రాయలేదు. ప్రభువు త్వరలో రానైయున్నాడని నమ్మడానికిని, ప్రభువు తిరిగి వస్తాడని అంగీకరించడానికిని చాలా తేడా ఉన్నది. అపొస్తలుడు మరియు తన పాఠకులు ప్రభువు రాకకై ఎదురుచూస్తూ జీవించుచుండిరి. ప్రభువు రాకడ గూర్చిన అంశం ఏదో అజ్ఞాతవాసంలో ఉంచాల్సిన ఆషామాషీయైన అంశం కాదు.

అన్నిటి అంతము సమీపమై యున్నదను విషయం క్రొత్త నిబంధన గ్రంథకర్తల సర్వసాధారణమైన దృక్పథమై యున్నది: "ప్రభువురాక సమీపించుచున్నది, గనుక మీరును ఓపిక కలిగియుండుడి; మీ హృదయములను స్థిరపరచుకొనుడి" (యాకోబు 5:8); "ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు, గనుక మెలకువగా ఉండుడి" (మత్తయి 25:13). యేసు క్రీస్తు రాకడ వారి అత్యంత సమీపమైన భవిష్యత్తులో జరుగనై యున్నదని క్రైస్తవులు నమ్మినప్పుడు, వారు భిన్నమైన జీవితవిధానాన్ని అవలంబిస్తారు. పేతురు చెప్పుచుండిన విషయం ఇదే. ప్రభువు రానైయున్నాడని నమ్మడానికిని, ఆయన త్వరలో తిరిగి రానైయున్నాడని నమ్మడానికి తేడా ఉన్నది.

ప్రభువు తిరిగి రానైయున్నాడని అందరు నమ్మరు. వారు ఎరిగియున్న ఐహిక ప్రపంచమే ఉన్నదంతా అని కొందరు నమ్ముదురు. ఈ విశాల విశ్వంలో ఉన్నదంతా పదార్థము మరియు చలనమే అని భౌతికవాది విశ్వసిస్తాడు. వారు విశ్వసిస్తున్న విషయాలనే వారు నియమానుసారంగా అనుసరించినట్లయితే, వారి సొంత ఉనికి విషయంలో వారు ప్రతిస్పందించడానికి రెండు మార్గాలుండుట సాధ్యమని వారు తెలుసుకుంటారు. (1) కొందరు భౌతికవాదులు ఎవరికీ ఉపయోగపడని విధంగా అనారోగ్యకరమైన ఆలోచనలుగలవారై యుంటారు. జీవితం, రోదసీ తమాషాయై యుంటుంది. ఒకడు తన సొంతం కోసం తపనచెందు అల్పమైన విషయాలను మించిన మరొక అర్థం దానికి ఉండదు. (2) ఇతరులు అల్పబుద్ధిగలవారై యుందురు. "రేపు చనిపోదుము గనుక తిందము మరియు త్రాగుదము" అనేదే వారి తాత్వికం (1 కొరింథీయులకు 15:32). జీవిత సాఫల్యం ఒకరు ఆనందంగా అనుభూతిచెందు వేళాకోళం పరిమాణాన్నిబట్టి కొలువబడుతుంది.

పేతురునకు, అందరికీ ఉపయోగపడే విధంగా ఆరోగ్యకరమైన ఆలోచనలుగలవాడై యుండుటయే గంభీరమైన జీవితమై యున్నది; అల్పంగా ప్రవర్తించకపోవడమే ఆనందకరం. లోకమునకు తీర్పు తీర్చడానికి ప్రభువు వచ్చుచున్నందు వలన, "మీరు స్వస్థబుద్ధిగలవారై యుండుడని" అపొస్తలుడు చెప్పాడు. మన మాటల్లోను, చేతల్లోను మనము అతి జాగ్రత్తపరులమై యుండాలి. మానవులమైన మనము చేసుకొనే ఎంపికలు మరియు మనము చేపట్టే చర్యలను అందరు ముఖ్యమైనవిగా ఎంచుదురు. కాబట్టి, క్రైస్తవులు ప్రార్థించవలసినవారై యున్నారు.

యూదా మతంలోను మరియు ఇస్లాం మతంలోను, దినమంతటిలో చేసికొను ఆ యా ప్రార్థనా సమయాలున్నాయి. ఇస్లామిక్ దేశాల్లో, ప్రార్థనకు సమయమయ్యిందని విశ్వాసులందరిని పిలిచే ప్రార్థనా పిలుపు బిగ్గరగా వినబడుతుంది. ఈ పిలుపు పట్టణాలు మరియు నగరాల్లో గల మసీదుల్లోని చిన్న గోపురముల మీద ఉంచబడే లౌడ్‌స్పీకర్ల ద్వారా వినిపిస్తుంది. ఈ 'పిలుపు' వినబడగానే అందరు వారి వారి పనులను ఆపుజేస్తారు, మోకాళ్లూని ప్రార్థిస్తారు. ఎల్లప్పుడు ప్రార్థన చేయడం క్రైస్తవ ఆదర్శమై యున్నది (1 థెస్సలొనీకయులకు 5:17 చూడుము). ప్రభువు రాకడ గూర్చి క్రైస్తవుడు కలిగియున్న దృష్టికోణం, విశ్వాసియైనవాడు ప్రార్థించుచుండవలెనని బోధిస్తుంది. జీవితం గంభీరమైన విషయం గనుక, అన్నిటి అంతము సమీపముగా నున్నది గనుక, యేసు పరలోకంలో ఏలుచున్నాడు గనుక, వారు ప్రార్థిస్తారు.

(2) *ప్రభువు త్వరలో తిరిగి రానైయున్నాడని ఎరిగిన క్రైస్తవులు తమ్మునుతాము పరదేశులుగా పరిగణించుకొందురు గనుక, వారు ఒకరి నొకరు అనురాగసహితంగా అంగీకరించడానికి వారి దృష్టికోణం వారికి కృప ననుగ్రహించుచున్నది.* "ప్రేమ అనేక పాపములను కప్పును, గనుక అన్నిటి కంటె ముఖ్యముగా, ఒకని యెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి" (1 పేతురు 4:8). జారత్వం లేదా వ్యభిచారం లేదా అక్రమ సంబంధములుగలవారిని గాని లేదా అబద్ధికులనుగాని లేదా దొంగతనముచేయువారిని గాని వారు పట్టించుకొనవలసిన పనిలేదని పేతురు క్రైస్తవులకు బోధించుటలేదు. క్రైస్తవులు ఒకరికొకరు ఉత్తరవాదులై యున్నారు. వారు పాపము చేయవచ్చునని పేతురు చెప్పడంలేదు. అనాలోచితమైన నోటి మాటలను లేదా ప్రవర్తనను క్రైస్తవులు మన్నించవచ్చునను ఏ సూచనయైనను ఇవ్వబడుటలేదు. ఇతరులు తన తప్పులను కప్పిపెట్టాలని ఆశించడానికి ఏ ఒక్కరికైనను హక్కు లేదు.

పేతురు చెప్పుచున్న విషయమేమనగా, మనుష్యులు ఒకరి యెడల మరొకరు ప్రేమగలవారై యున్నప్పుడు, పాపము గూర్చిన వారి దృక్పథం మారిపోతుంది, స్వార్థపరులు కలిగియుండు దృష్టికోణమునకు అది భిన్నంగా ఉంటుంది. క్రీస్తునందున్న సహోదర సహోదరీలు ఒకరి నొకరు ఆటపట్టించడానికి నిరాకరిస్తారు. విశేషంగా, పాపియైనవానిని, అవమానమను దాని ఊబిలో నుంచి వెలుపలకు లాగడానికి అందరు ఏకమవుతారు. వారు వానికి విరోధులవరు; వానికి తోడుగా నిలిచి ఉంటారు. విశ్వాసం విషయంలోని ఈ సందర్భం గూర్చిన దృక్పథం భిన్నమైందిగా ఉంటుంది.

"ప్రేమ అనేక పాపములను కప్పునని" పేతురు చెప్పినప్పుడు, క్రైస్తవులు ఒకరి యెడల మరొకరు కలిగియుండు సహజాభిప్రాయాన్ని గుర్తుచేయుచుండెను. ఒక సహోదరి

లేదా సహోదరుడు చేయుచుండు విషయానికి సరైన ప్రేరకములను జోడించడానికి వారు ఆతురతగలవారై యున్నారు. ఒక సహోదరుడు లేదా సహోదరి మాటలాడు మాటల యెడల వారు దయగల దృక్పథం కలిగియుందురు, అయితే అవే మాటను మరొకరు మాటలాడినప్పుడు అవి వారికి మనస్సాయాసం కలిగించవచ్చు. యేసు క్రీస్తు దేవుని కుమారుడై యున్నాడు, మృతులలో నుంచి ఆయన తిరిగి లేచాడు, మరియు ఆయన తిరిగి రానైయున్నడని మరొకరు ఒప్పుకున్నప్పుడు – మనము యేసులో అనుబంధములను పంచుకొన్నప్పుడు – ఎదుటి వ్యక్తి గూర్చిన నా దృక్పథం పూర్తిగా మారిపోతుంది, అది మంచికే మారుతుంది. అతని ప్రేరేపణలను ఖండించడానికి నేను ఆతురపడను. అతని సద్గుణములను చూచి అతనిని ప్రశంసించడానికి నేను ఆతురపడుదును. ఈ అంశం గూర్చి పదే పదే మనకు చెప్పడానికి పౌలు గాని పేతురు గాని ఎన్నడును విసుకుచెందలేదు: "కాబట్టి ,మనకు సమయము దొరికిన కొలది, అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చేరినవారి యెడలను మేలు చేయుదము" (గలతీయులకు 6:10); "ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును . . . త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు" (1 కొరింథీయులకు 13:4, 5).

(3) *క్రైస్తవుని దృష్టికోణం భిన్నమైందిగా ఉంటుంది ఎందుకనగా వారిలో తారతమ్యములు కలవని ఎరిగినవారై క్రైస్తవులు ఒకరి యెడల మరొకరు మర్యాదగా మెలగుటకు నేర్చుకొని యున్నారు.* మన అందరిలోని అన్ని విషయాలు ఒకటే కావు. దేవుడు వెవ్వేరు వరముల నిస్తాడు. పేతురు ఇలా రాస్తున్నాడు,

> దేవుని నానావిధమైన కృప విషయమై మంచి గృహనిర్వాహకులై యుండి, యొక్కొక్కడు కృపావరము పొందిన కొలది, యొకనికొకడు ఉపచారము చేయుడి. ఒకడు బోధించిన యెడల, దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను; ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను ... (1 పేతురు 4:10, 11).

మనమందరము ఒక్కొక్కరము ఒక్కొక్క చిత్తవృత్తిగలవారైమై యున్నాము. భావోద్రేకములలో కొందరు నెమ్మదిపరులై యుందురు; ఇతరులు ఎక్కువగా మాటలాడువారై యుందురు. కొందరు తొందరపాటుగా అనాలోచితమైన తీర్మానములు చేసుకుంటారు; ఇతరులు నిలకడగాను, విశ్వసనాయంగాను ఉంటారు. వారి ప్రభువును ఎరుగుట వలన లభించు దృష్టికోణాన్ని క్రైస్తవులు కలిగియున్నప్పుడు, తోటి విశ్వాసుల విలువలను ఆరోగ్యవంతమైన అనురాగంతో అంచనా వేస్తుంటారు. ఒకడు మంచివాడని తెలిసికొని, అతని లేక ఆమె జీవితంలో ఆత్మఫలమును చూచిన మీదట, శిష్యులు ఒకరితో మరొకరు ఉదారబుద్ధితో నడుచుకొనుచుందురు. అలాగని, ఇది పాపమును పట్టించుకొనకుండా ఉండుట కాదు. మనలో లోపములున్నవని తెలిసి కూడా ప్రేమించుచున్నామనేదే దీనిలోని భావం.

వారు ఒకరిలో నున్న తారతమ్యములను మరొకరు తెలిసికొనగలుగుచుండు విషయంలో విశ్వాసులు కృతజ్ఞతగలవారై యుంటూ, వారి సొంత వరములకు భిన్నమైన వరములు గలవారిని సహితం వారు ప్రేమించవలెనని క్రొత్త నిబంధన తరచుగా విన్నవించుకొనుచున్నది (1 కొరింథీయులకు 12:12, 13 చూడుము). ప్రేమ, మనకు అసాధ్యమైనదానిని మన నుంచి ఎన్నడును ఆశించదు. మనమందరము కూడ ఒకే వ్యక్తులతో సహవసించాలని

అది కోరదు. మనము ఇతరులందరి కంటె కొందరితో ఒకే విధమైన, సర్వసాధారణమైన చిత్తవృత్తులు కలిగియుందుము. వారికి కొందరు అత్యంత ప్రియమైనవారుగా, లేదా అత్యంత సన్నిహితమైనవారుగా ఉంటున్నందువలన క్రైస్తవులను తప్పుపట్టరాదు, కాని మనము విశాల హృదయులమై యుండాలని క్రీస్తు కోరుతున్నాడు. సకల మానవులకు మర్యాద ఇవ్వవలెనని, తోటి సహోదర సహోదరీల యెడల ప్రేమతో మసలుకొనవలెనని, మనస్సాయాసపడుటలో గాని లేదా విమర్శించుటకు గాని మనము ఆతురపడాల్సిన అవసరంలేదని ఆయన కోరుచున్నాడు.

పేతురు బోధిస్తున్న, హేతువైన, మరియు అత్యంత ప్రాధాన్యమైన విషయం ఇచ్చట కనబడుతుంది. మన సొంత అతిశయము కంటె దేవుని మహిమయే అత్యంత ప్రాధానమైన విషయమని మనము జ్ఞాపకముంచుకొనవలెనని ఆయన చెప్పుచున్నాడు. మన అనుభూతులకు హాని కలుగనీయవచ్చు. వాటిని మనము అధిగమించగలము. మనకు ఇష్టముకాని మాటలు పలికిన స్త్రీ లేదా పురుషుడు మంచి వ్యక్తియని మనకై మనము గుర్తుచేసుకొనుచుండవలెను. వారి జీవితాల్లో మంచితనం ఉన్నది. క్రైస్తవులు, "ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసు క్రీస్తు ద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక. ఆమేన్" అను సత్యమునకు తగిన విధంగా ప్రవర్తిస్తారు (1 పేతురు 4:11).

*ముగింపు*. సంఘం, నిన్ను గూర్చి మరియు నన్ను గూర్చినది కాదు. అది దేవుడు మరియు దేవుని మహిమను గూర్చినదై యున్నది. సిలువ నిమిత్తమై యేసు క్రీస్తు నీయొక్క పాపములను పట్టించుకొనకుండా ఉన్నట్లయితే, మరొకరి పాపములను మనము పట్టించుకొనకుండా ఉండవచ్చు. మన జీవితాల్లో మనము మెరుగుపర్చుకొనాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. మనము ఒకరి నొకరము సహించుకొనవలెను, భరింతుకొనవలెను అనగా, మనము చేసే తప్పుల విషయంలో మనలను ఎవరును ఏమియు అనకూడదని అర్థం కాదు. ఒక సహోదరుడు ప్రేమతోను మర్యాదపూర్వకంగాను మన యొద్దకు వచ్చి మన క్రైస్తవ జీవితంలో కొదువగా అగుపించు ఏదైన ఒక విషయం గూర్చి చెప్పినట్లయితే, మనము దానిని అంగీకరించాలి. ప్రేమ అనేక పాపములను కప్పును అనగా, మనము ఏదైన ఒక పొరపాటును జయించడానికి లేదా ఒక లోటును పూరించడానికి మనకు సహాయం చేయు ప్రతి సారి మనము కోపగించుకోవాలని అర్థం కాదు.

సూచనలు

[1]Wayne A. Grudem, *The First Epistle of Peter: An Introduction and Commentary*, Tyndale New Testament Commentaries, vol. 17 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 167. [2]రెండవ శతాబ్దము మధ్య కాలంనాటివాడు, అతిశయోక్తితో కూడిన ఆకర్షక భాషణంగలవాడు, Aelius Aristides, అల్పబుద్ధిగలవారై యుండిన తన సమకాలీన తత్వశాస్త్రవేత్తమను చీవాట్లుపెట్టి, ఆ మీదట తులనాత్మకంగా క్రొత్తదైయుండిన మతం, క్రైస్తవ్యంపై విరుచుకపడ్డాడు. అల్పబుద్ధిగలవారి గూర్చి అతడు ఇలా చెప్పాడు, "వారి ప్రవర్తన చాలా వరకు పాలస్తీనాలో దేవదూషకులై యుండినవారి ప్రవర్తన వలెనే ఉన్నది. వారు కూడ, [అనగా క్రైస్తవులు] వారి కంటె ఉన్నతమైనవారిని వారు గుర్తించరని స్పష్టంగా అగుపిస్తున్న సూచనల ద్వారా వారి భక్తిలేనితనాన్ని వ్యక్తం చేస్తున్నారు, గనుక వారు తమ్మునుతాము గ్రీకుల నుంచి మరియు సమస్త మంచి నుంచి వేరుపరచుకున్నారు" (Aelius Aristides *Orations*

46). Aristides, పేతురుకు దాదాపుగా సమకాలీనుడైనవాడు, క్రైస్తవులను, పేతురు చెప్పిన అదే కారణాన్నిబట్టి అనగా, "అపరిమితమైన అదే దుర్వ్యాపారమునందు మీరు వారితో కూడ తలమునకలు కానందుకు వారు దానిని వింతైన విషయంగా ఆలోచిస్తున్నారు" (1 పేతురు 4:4; NIV) అను హేతువునుబట్టి కోకొల్లలుగా దూషించాడు. [3]Leon Morris, *The Biblical Doctrine of Judgment* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 72. [4]John Murray, *Principles of Conduct: Aspects of Biblical Ethics* (London: Tyndale Press, 1957), 72. [5]1:13 పై వ్యాఖ్యానమును చూడు. [6]J. N. D. Kelly, *A Commentary on the Epistles of Peter and of Jude*, Black's New Testament Commentaries (London: Adam & Charles Black, 1969), 176. [7]ఇది సరైన సిద్ధాంతాన్ని చులకనజేయడానికి ఉద్దేశింపబడింది కాదు. గలతీయలోని క్రైస్తవులకు సరైన సిద్ధాంతం అత్యావశ్యకమై యుండింది. పేతురు రాసిన రెండవ పత్రికలోని విశ్వాసుల అవశ్యకత కూడ ఇదే అయియుండింది. [8]పేతురు ఈ దృక్పథానికి కెల్లీ మద్దత్తు పలికాడు. (Kelly, 178.) [9]ఇది జే. రామ్సే మైఖెల్స్ ఈ వాఖ్యభాగమును అర్థంచేసుకున్న విధానమై యున్నది. (J. Ramsey Michaels, *1 Peter*, Word Biblical Commentary, vol. 49 [Waco, Tex.: Word Books, 1988], 247.) [10]Alan M. Stibbs and Andrew F. Walls, *The First Epistle General of Peter,* Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 57.